# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం






సంపుటి: 01 | సంచిక: 333 | హైదరాబాద్ | బుధవారం | 21-05-2025 | పేజీలు: 08


## బీఆర్ఎస్ జీవోను కాపీ కొట్టిన కాంగ్రెస్

జీవోను కాపీ కొట్టి, మోసం చేసినట్లు హరీష్ ఆరోపణ

గ్రామీణ మహిళల జీవనాధారం పై దెబ్బ

జనవరి 2024 నుంచి పెరిగిన జీతాలను పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్



**హైదరాబాద్, మే 20(ప్రజాక్షేత్రం):**

మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదు.. వారికి నిజమైన గౌరవం కావాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం మినీ అంగన్వాడీల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారని, వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారని తెలిపారు. మినీ అంగన్వాడీల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసిందన్నారు. అయితే, ఎన్నికల కోడ్ కారణంగా ఈ ఉత్తర్వులు అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా సీతక్క ప్రమాణ స్వీకారం చేసి మినీ అంగన్వాడీలను

...మిగతా 2లో

## అనుకున్నదొక్కటి.. అయినదొక్కటి..

అందాల పోటీలకు ముందుకురాని స్పాన్సర్లు

ప్రభుత్వం మీదనే నిర్వహణ భారం

సర్కారు చెప్తున్నది 27 కోట్లే

ఎంతవుతున్నదో అంతుపట్టని వైనం



2




2

## రూపురేఖలు మారడం ఖాయం..

సీఎం రేవంత్ పర్యటనలపై మంత్రి దామోదర కీలక వ్యాఖ్యలు

## మావోయిస్టులు మీదున్న కోపం ఉగ్రవాదుల మీద లేదేంటి?



2

## మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

కేసీఆర్‌తో హరీష్‌రావు, ఈటల రాజేందర్‌కు కూడా నోటీసులు ఇచ్చిన జస్టిస్ ఘోష్ కమిషన్

15 రోజుల్లో విచారణకు హాజరుకావాలని ఆదేశం..

**హైదరాబాద్, మే 20(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాజకీయాల్లో కాళేశ్వరం కమిషన్ విచారణ పొలిటికల్ మంటలు పుట్టిస్తోంది. విచారణలో భాగంగా మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తోపాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, మాజీమంత్రి, ఎంపీ ఈటల రాజేందర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారింది. ఇప్పటికే విమర్శలు, ప్రతి విమర్శలతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొలిటికల్ డ్రామా నడుస్తున్న వేళ తాజాగా కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులతో ఒక్కసారిగా తెలంగాణ రాజకీయం వేడెక్కింది. నోటీసులు అందుకున్న నేతలు బీఆర్ఎస్, బీజేపీకి చెందినవారు కావడంతో ఈ పొలిటికల్ ఫైట్ మరింత ఇంట్రెస్టింగ్‌గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే కేసీఆర్ విచారణకు హాజరవుతారా? లేదా? అన్న అంశం ఉత్కంఠగా మారింది.

**ఆరోపణలకు చెక్ పెడతారా?..**

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ (KCR) హాజరు సస్పెన్స్‌గా మారింది. 15 రోజుల్లో విచారణకు రావాలని కమిషన్ ఆదేశించిన నేపథ్యంలో గులాబీ బాస్ వ్యక్తిగతంగా హాజరవుతారా? లేదా అనేది రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఇప్పటికే కమిషన్ పలువురు అధికారులు, మాజీ అధికారులు, నిపుణులను

...మిగతా 2లో



## సర్కార్ దవాఖానలో న్యాయమూర్తి ప్రసవం..

సర్కార్ దవాఖానలపై ప్రజల నమ్మకాన్ని పెంచిన మహిళా జడ్జి

వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మగ శిశువుకు జన్మనిచ్చిన జ్యోతిర్మయి

జడ్జీకి అభినందనలు తెలిపిన మంత్రి దామోదర రాజనర్సింహ



2



2

## ఇది కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్..

నోటీసులపై స్పందించిన కవిత..!

## జిల్లా కోర్టులో ఉద్యోగం కావాలా..? మోహన్ బ్రోకర్ వద్ద నకిలీ ఆఫర్ లెటర్ రెడీ..!

9 లక్షలు తీసుకుని నకిలీ నియామక పత్రం

కోర్టు ఉద్యోగం పేరుతో మోహన్ మోసం

బాధితురాలు తేజావత్ పిరూ పోలీసులకు ఫిర్యాదు




02

## కాంగ్రెస్‌బీఆర్ఎస్ మధ్య రాజకీయ డీల్..?

బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య రహస్య డీల్

కాళేశ్వరం, విద్యుత్ స్కామ్‌లపై విచారణ నీరుగార్చే కుట్ర

రైతులకు నష్టం, ప్రభుత్వ వైఫల్యాలపై

కేంద్రానికి ఫిర్యాదు చేస్తాం: ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్



2

## విచారణ కమిషన్ శీలాన్ని శంకించవలసిన పనిలేదు..

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జరుగుతున్న వివాదాల నేపథ్యంలో..

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర వ్యాఖ్యలు

విచారణ కమిషన్ శీలాన్ని శంకించవలసిన పనిలేదు..



2

## భాగ్యనగరంలో పెళ్లి పేరుతో మాయ లేడీలు..

పెళ్లి పేరుతో మోసం..

వృద్ధులను టార్గెట్ చేస్తూ ఇద్దరు మహిళలు మోసాలు.

మహంకాళి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు.



2

## ఏసీ కంప్రెషర్ల పేలుడుతోనే.. గుల్జార్ హౌస్ ప్రమాదం..

నిర్ధారించిన అగ్నిమాపక, విద్యుత్ శాఖ

గుల్జార్ హౌస్ లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 17 మంది మృతి

భవనంలో మొత్తం 14 ఏసీలు

ఏసీ యూనిట్‌లోని కంప్రెసర్ పేలినట్లు నిర్ధారించిన అధికారులు.



3

# మావోయిస్టులు మీదున్న కోపం ఉగ్రవాదుల మీద లేదేంటి?

**హైదరాబాద్ మే 20(ప్రజాక్షేత్రం):** కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై సీపీఐ తెలంగాణ కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ కగార్ పేరుతో ఎంత మంది మావోయిస్టులను చంపారు, చంపుతున్నారు.. అసలు మావోయిస్టుల విషయంలో కేంద్రం పాలసీ ఏంటో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌పై శ్వేత పత్రం విడుదల చేయాలని అడిగారు. కేంద్ర బలగాలతో రాష్ట్ర పోలీసులు ఆపరేషన్ కగార్‌లో పాల్గొన్నారు. ఆపరేషన్ కగార్‌పై రాష్ట్ర ప్రభుత్వ విధానం కూడా స్పష్టం చేయాలని కోరారు. కేంద్రానికి మావోయిస్టులు మీద ఉన్న కోపం, కసి ఉగ్రవాదుల మీద లేదని విమర్శించారు.

మావోయిస్టులతో చర్చలు జరపాలని దేశమంతా గగ్గోలు పెడుతున్నా.. ఎందుకు చర్చలు జరపడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులు ఈ దేశ పౌరులు కాదా? అని ప్రశ్నించారు. కేంద్రం ఉగ్రవాదుల కంటే మావోయిస్టులు అత్యంత ప్రమాదకరమని భావిస్తోందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతుంది. కొత్త సంక్షేమ పథకాల వల్ల ఎంతో కొంత ప్రయోజనం చేకూరుతుంది.. కానీ పాత సంక్షేమ పథకాల పరిస్థితి ఏమిటని అడిగారు. పాత సంక్షేమ పథకాలు అరకొర అమలు చేయడం వల్ల ప్రజల్లో గందరగోళ పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. నన్ను కోసినా డబ్బులు లేవన్న ముఖ్యమంత్రి కొత్త పథకాలు ఎందుకు ప్రవేశ పెడుతున్నారని అడిగారు. కొత్త పథకాలకు డబ్బులు ఎక్కడి నుంచి తెచ్చి పెడతారని ప్రశ్నించారు.

గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల ఈ ప్రభుత్వం ఎట్లా బయట పడుతుందో ప్రజలకు స్పష్టం చేయాలి. కొత్త రేషన్ కార్డులను త్వరితగతిన ఇవ్వాలి. ఎల్ఆర్ఎస్‌ను పూర్తి చేయాలి. బీజేపీ, బీఆర్ఎస్‌కు తాము వ్యతిరేకం.. వాళ్లు అధికారంలోకి రావాలని కోరుకోము అని కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పుల సుడిగుండాన్ని సృష్టించిందే బీఆర్ఎస్ అని కుండబద్దలు కొట్టారు. కేంద్రం రాష్ట్రాన్ని బిచ్చమెత్తుకునేలా చేసింది. కేంద్రం తండ్రి పాత్ర పోషించాలి. అమరావతికి గతంలో పిడికెడు మట్టి, చెంబు నీళ్ళు ఇచ్చి మోసం చేసింది. ఇప్పుడు ఏదో కొంత సహాయం చేస్తుంది. అదే విధంగా తెలంగాణకు కూడా సాయం చేయాలని డిమాండ్ చేశారు. అందుకు ఇక్కడున్న కేంద్ర మంత్రులు చొరవ తీసుకోవాలని హితవు పలికారు.

# కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య రాజకీయ డీల్..?

- బీఆర్ఎస్–కాంగ్రెస్ మధ్య రహస్య డీల్
- కాళేశ్వరం, విద్యుత్ స్కామ్‌లపై విచారణ నీరుగార్చే కుట్ర
- రైతులకు నష్టం, ప్రభుత్వ వైఫల్యాలపై కేంద్రానికి పిర్యాదు చేస్తాం: ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్



**హైదరాబాద్ మే 20(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి కలకలం రేపే వ్యాఖ్యలు చేశారు బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్. కాంగ్రెస్ , బీఆర్ఎస్ మధ్య ఓ రహస్య రాజకీయ డీల్ కుదిరిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనానికి గ్రౌండ్ వర్క్ మొదలైపోయిందని, ఇప్పటికే రెండుపార్టీల కీలక నేతల మధ్య రాజీ కుదిరిందని అన్నారు. ఈ డీల్‌లో భాగంగానే కాళేశ్వరం అవినీతి, విద్యుత్ కొనుగోళ్ల స్కామ్, ఫోన్ ట్యాపింగ్ వంటి కీలక అంశాలపై ఎలాంటి విచారణ జరగకుండా నీరుగారిపోయేలా చూస్తున్నారని ఆరోపించారు. “తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యే సమయానికి తుడిచిపెట్టుకుపోయింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎవరు బాధ్యులు అనే విషయం ఇప్పటికీ తేల్చలేకపోవడమే ఇందుకు నిదర్శనం,” అని చెప్పారు.

అలాగే, విచారణ పేరుతో కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ కొనుగోళ్ల అంశంలోనూ అదే తతంగం కొనసాగుతోందని, అసలు దోషులను ఇప్పటివరకు గుర్తించలేకపోయారని విమర్శించారు. ప్రభాకర్ తెలంగాణలో పరిపాలన పూర్తిగా స్థంభించిపోయిందని, రైతాంగ సమస్యలపై ప్రభుత్వానికి ఎలాంటి శ్రద్ధ లేదని అన్నారు. ధాన్యం సేకరణను దళారులకు వదిలేసిన ప్రభుత్వ వ్యవస్థ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, దీనిపై కేంద్ర వ్యవసాయ మంత్రిని కలసి పిర్యాదు చేస్తామన్నారు.

ముఖ్యమంత్రి, మంత్రులపై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేసిన ప్రభాకర్... “ఇవాళ భూములు అమ్మే ప్రభుత్వంగా మారిపోయారు. ప్రజలకు సేవ చేయాల్సిన నాయకులు బీర్లు అమ్మే తతంగంలో పడిపోయారు” అంటూ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసిన పథకాల అమలులోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తిని తూలనిచ్చిందని అన్నారు. కేంద్ర ప్రాజెక్టుల అమలుకు రాష్ట్ర వాటాను ఇవ్వకుండా ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారని, నిధుల మళ్లింపుపై కేంద్ర ఆర్థిక మంత్రిని కలసి పిర్యాదు చేస్తామని తెలిపారు.

# బీఆర్ఎస్ జీవోను కాపీ కొట్టిన కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి**

అంగన్వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేశారని గుర్తుకు చేశారు.

2023 డిసెంబర్ 15న ఇదే విషయంపై జీవో కూడా జారీ చేశారని తెలిపారు. కానీ, అది గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో(GO) దాన్నే కాపీ కొట్టి కొత్తగా ప్రచారం కోసం విడుదల చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారని విమర్శించారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలలు అంగన్వాడీ పే గ్రేడ్‌లో రూ.13,650 జీతం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత మినీ అంగన్వాడీ జీతం రూ.7,800కి తగ్గించి, 2025 ఏప్రిల్ వరకు అదే జీతం చెల్లించిందని వివరించారు. ఈ విధంగా, మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గత ఏడాదిగా పాత జీతానికే పని చేపించుకున్నారని ఆరోపించారు. జీతాన్ని 13,650 రూపాయల నుంచి తిరిగి 7,800కి తగ్గించడం దారుణమన్నారు. పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమో అని అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొట్టిందని ఆరోపించారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారిని ఎందుకు ఇవ్వడం లేదు? అని ప్రశ్నించారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలని, మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

# జిల్లా కోర్టులో ఉద్యోగం కావాలా..? మోహన్ బ్రోకర్ వద్ద నకిలీ ఆఫర్ లెటర్ రెడీ..!

- 9 లక్షలు తీసుకుని నకిలీ నియామక పత్రం
- కోర్టు ఉద్యోగం పేరుతో మోహన్ మోసం
- బాధితురాలు తేజావత్ పిరూ పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్ మే 20(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ ఉద్యోగం అనే ఆశ చూపించి అమాయకులను మోసం చేస్తున్న ఘటన నిజామాబాద్ జిల్లా కోర్టు పరిధిలో వెలుగులోకి వచ్చింది. కోర్టులో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ఒక మహిళ నుంచి రూ. 9 లక్షలు తీసుకుని నకిలీ నియామక పత్రం ఇచ్చిన ఘటన కలకలం రేపుతోంది. సిరికొండ మండలం చీమన్‌పల్లి గ్రామానికి చెందిన మాలవత్ మోహన్ అనే వ్యక్తి పై తేజావత్ పిరూ అనే బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కోర్టు ఉద్యోగం, పోస్టాఫీస్ ఉద్యోగం వంటి ప్రభుత్వ ఖాళీలను తన పరిచయాలతో పొంది పెడతానంటూ పలువురిని మోసం చేస్తున్న మోహన్, ఇప్పటికే పలువురు వద్ద నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసినట్టు సమాచారం.

తాజాగా మోహన్ బాధితురాలైన తేజావత్ పిరూకు కోర్టు ఉద్యోగం పేరిట నకిలీ నియామక పత్రం ఇచ్చినట్లు తెలిసింది. అనుమానం వచ్చిన పిరూ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అధికారిక గుర్తింపు లేకుండా ఉద్యోగాల పేరుతో ప్రజలను మోసం చేయడం తీవ్రంగా ఖండించాల్సిన పరిణామమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. నిందితుడి పూర్తి చరిత్రను పోలీసు అధికారులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. మరిన్ని వివరాలు త్వరలో వెలుగు చూడనున్నాయి.

# రూపురేఖలు మారడం ఖాయం..

**సీఎం రేవంత్ పర్యటనలపై మంత్రి దామోదర కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్ మే 20(ప్రజాక్షేత్రం):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో సంగారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. ఈ నెల 23వ తేదీన సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన చారిత్రాత్మకం కావాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనతో సంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో రూపురేఖలు మారుతాయన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సీఎం పర్యటన కోసం రూట్ మ్యాప్ ప్రణాళిక, సెక్యూరిటీ, బందోబస్తు, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, హెలిప్యాడ్, హెల్త్ క్యాంప్‌లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనలో బసవేశ్వర విగ్రహావిష్కరణ, కేంద్రీయ విద్యాలయ నూతన భవనం ప్రారంభోత్సవం, మహిళా పెట్రోల్ బంకు, జిల్లా అభివృద్ధికి కావలసిన కొన్ని కార్యక్రమాలను శంకుస్థాపనలు చేసి, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన స్టాల్‌లను పరిశీలించి సభలో పాల్గొంటారని తెలిపారు.

జహీరాబాద్ ఎంపీ సురేష్ శేఖర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జిల్లాకు రావడం చాలా సంతోషమని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జహీరాబాద్ నియోజకవర్గానికి ఎన్నో పరిశ్రమలను తీసుకువచ్చి, ప్రజలందరికీ ఉపాధి కల్పించిందని గుర్తుచేశారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యేలు క్రాంతి, సంజీవరెడ్డి మాట్లాడుతూ.. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలని పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌ను కలిసిన హరీశ్‌రావు

**హైదరాబాద్ మే 20(ప్రజాక్షేత్రం):**

సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు కలిశారు. కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. జూన్ 5న విచారణకు రావాలని కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. కేసీఆర్‌తో పాటు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కు కూడా కమిషన్ నోటీసులిచ్చింది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ చేస్తోంది. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారికి కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది.

మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పాటైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీకంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది.

# మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

**మొదటిపేజీ తరువాయి**

విచారించింది. అయితే అందరూ కేసీఆర్ నిర్ణయాలనే తాము పాటించామని చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు విచారణకు రావాలని విద్యుత్ కమిషన్ నోటీసులు ఇవ్వగా కేసీఆర్ హాజరుకాలేదు. జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్ చైర్మన్‌గా ఉన్న సమయంలో కేసీఆర్ రాసిన లేఖనే ఆయన అభిప్రాయంగా పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ మదన్ భీంరావు లోకూర్ కమిషన్ ఆ మేరకు నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించారు. అయితే తాజా నోటీసులపై ఇదే రకంగా లేఖ రాసి సరిపెట్టే ప్రయత్నం చేస్తారా? లేక వ్యక్తిగతంగా హాజరై తనపై వస్తున్న ఆరోపణలకు చెక్ పెడతారా అనేది వేచి చూడాలి.

**ఈటల వర్సెస్ కేసీఆర్.. మధ్యలో హరీశ్..**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాగ్, విజిలెన్స్, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ విచారణ జరిపాయి. ఇందులో ఆర్థిక అవకవతకలు ఉన్నాయని కాగ్, డీపీఆర్‌కు భిన్నంగా బ్యారేజీల నిర్మాణం జరిగిందని ఎన్డీఎస్ఏ తమ నివేదికలో పేర్కొన్నాయి. ఈ క్రమంలో పీసీ ఘోష్ కమిషన్ విచారణలోనూ అందరి వేళ్లు కేసీఆర్ వైపే చూపినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రిగా పని చేసిన కేసీఆర్‌తోపాటు ఆ సమయంలో నీటి పారుదల శాఖ మంత్రిగా హరీశ్‌రావు (Harish Rao), ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటల రాజేందర్‌ను (Eatala Rajender) విచారించి వారి అభిప్రాయాలను కమిషన్ తెలుసుకోబోతున్నది. అయితే ఈ ముగ్గురి స్టేట్‌మెంట్‌తో ఈ కేసు కీలక మలుపు తీసుకునే అవకాశాలు లేకపోలేదనే వాదన పొలిటికల్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ ముగ్గురి మధ్య విభేదాలు తలెత్తాయని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. కేసీఆర్‌కు హరీశ్‌రావుకు మధ్య క్లాషెస్ ఏర్పడ్డాయనే టాక్ వినిపిస్తుండగా, మరోవైపు కేసీఆర్ తనను అవమానించిన తీరును ఈటల మర్చిపోలేకపోతున్నారనే చర్చ కూడా ఉంది. ఈ క్రమంలో కమిషన్ ముందు ఒకే వాదన వినిపిస్తారా? లేక భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తారా? అనే ఉత్కంఠ నెలకొన్నది.

# ఇది కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్..

**నోటీసులపై స్పందించిన కవిత..!**

**హైదరాబాద్ మే 20(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నుంచి నోటీసులు జారీ అయిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ నోటీసులను ఖండిస్తూ ఆమె తన అధికారిక సోషల్ మీడియా ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు.

ఈ సందర్భంగా ఆమె, ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్‌కి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు... కాంగ్రెస్ కమిషన్ అని మరోసారి తేటతెల్లమైందని అన్నారు. కాళేశ్వరం ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించిన బృహత్ ప్రాజెక్టు. తెలంగాణ ప్రజల తరతరాల దాహార్తిని తీర్చడానికి, తెలంగాణ పొలాల్లోకి గోదావరి నీళ్లను గళగళా తరలించడానికి కట్టిన ప్రాజెక్టు. తాను కలలు గన్న తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ గారు కట్టిన ప్రాజెక్టే కాళేశ్వరం అంటూ తెలిపారు.

ఇది రాజకీయ కక్షతో, కుట్రతో ఇచ్చిన ఈ నోటీసులు, వేసిన కమిషన్లు కాలక్రమంలో తప్పకుండా న్యాయాన్ని గెలిపిస్తాయి. నిజాలన్నీ బయటకు వస్తాయని, రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునాట్లు ఆమె రాసుకొచ్చారు. చూడాలి మరి నేడు జారీ అయినా నోటీసులకు ఎలాంటి సమాధానాలు ఇవ్వబోతున్నారో నాయకులు.

# సర్కార్ దవాఖానలో న్యాయమూర్తి ప్రసవం..

- సర్కార్ దవాఖానలపై ప్రజల నమ్మకాన్ని పెంచిన మహిళా జడ్జి
- వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మగ శిశువుకు జన్మనిచ్చిన జ్యోతిర్మయి
- జడ్జికి అభినందనలు తెలిపిన మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్ మే 20(ప్రజాక్షేత్రం):**

వేములవాడ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జ్యోతిర్మయి ఇటీవల వేములవాడ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో మగ శిశువుకు జన్మనిచ్చారు. సాధారణ ప్రసవం ద్వారా ఈ సంతానం లభించిందన్న విషయం వెలుగులోకి రాగానే రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలోనూ జడ్జి జ్యోతిర్మయి అదే ప్రభుత్వ ఆసుపత్రిలో తన మొదటి ప్రసవం జరిపారు. 2023లో ఆమె ఆడ శిశువుకు జన్మనిచ్చారు.

రెండవసారి కూడా అదే ఆసుపత్రిని ఎన్నుకోవడం ద్వారా, ప్రభుత్వ ఆసుపత్రులపై ఉన్న విశ్వాసాన్ని ఆమె మరింత బలపరిచారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులు ప్రతి రోజూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. నిపుణులైన వైద్యులు 24/7 అందుబాటులో ఉండటంతో ప్రజలు నిర్భయంగా ఈ ఆసుపత్రులను ఆశ్రయించవచ్చని అన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్న ఉచిత వైద్య సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రి సూచించారు.

# వలిగొండ నూతన తహసిల్దార్ బాధ్యతలు చేపట్టిన జి.దశరథ

**వలిగొండ,మే 20(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల తహసిల్దారిగా పనిచేసిన శ్రీనివాసరెడ్డి బదిలీపై వెళ్లడంతో,వలిగొండ కొత్తగా వచ్చినటువంటి తహసీల్దార్ జి దశరథ మంగళవారం రోజున తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ దశరథ మాట్లాడుతూ రైతుల కోసం ఎలాంటి ఇబ్బందులు రానీయకుండా పనిచేస్తానని అన్నారు. వలిగొండ మండలములో రైతులు, రాజకీయ నాయకులు,వివిధ సంఘాల నాయకులు, సహకరించాలని కోరారు.



# విచారణ కమిషన్ శీలాన్ని శంకించవలసిన పనిలేదు..

**హైదరాబాద్ మే 20(ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జరుగుతున్న వివాదాల నేపథ్యంలో తాజాగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం లో తప్పులు జరిగాయనే కారణంతోనే కమిషన్ కొంత సమయం తీసుకుని నివేదిక రూపొందించిందని ఆయన అన్నారు. రాజకీయ కక్షతో కాదు, కేవలం అవినీతి చెందిన బాధ్యులను వెలికితీసే ఉద్దేశంతోనే విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేసే పార్టీ కాంగ్రెస్‌లో వివక్షకు అవకాశం లేదు. వివేక్, వంశీలపై ఎలాంటి వివక్ష లేదని పేర్కొన్నారు.

కాళేశ్వరం విచారణలో కేసీఆర్, ఈటెల, హరీష్ రావులపై ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడం ముఖ్యమైన పరిణామంగా అభివర్ణించారు. వారు తప్పు చేయలేదంటే వివరణ ఇవ్వాల్సిన అవసరం ఏంటీ? అని ప్రశ్నించారు. కాళేశ్వరంలో తప్పు జరిగిన విషయాన్ని కమిషన్ తేల్చిందని తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. విచారణ కమిషన్ శీలాన్ని శంకించాల్సిన అవసరం లేదు.. సాంకేతిక సమాచారం కోసం ఆలస్యం జరిగిందని అన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే, శిక్ష తప్పదని.. కేసీఆర్ అమెరికా పారిపోవాలని చూస్తున్నట్టున్నారని వ్యాఖ్యానించారు. అలాంటి పని చేయొద్దని, ప్రభాకర్ రావు వెళ్లినట్టు మీరు పోకండని హెచ్చరించారు. అలాగే కాళేశ్వరం నీటిని లిఫ్ట్ చేయడానికి కాదు, క్యాష్ లిఫ్టింగ్ చేయడానికే వాడుకున్నారు. తెలంగాణను దొంగల దొడ్డిగా మార్చారు అంటూ మండిపడ్డారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో ఒక్క పిల్లర్ అయినా కూలిందా? కానీ కన్నెపల్లె పంపు హౌస్ ఎందుకు మునిగింది? అని నిలదీశారు.

మరోవైపు ఈటెలపై కూడా సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. ఈటెలను బీజేపీలోకి కావాలనే పంపించారా కేసీఆర్? బీఆర్ఎస్ లో అక్రమాలు చేసిన తర్వాతే ఆయన పార్టీ మారారన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పుడు సీల్డ్ కవర్ కోసం వెయిటింగ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు. అలాగే కిషన్ రెడ్డి లాంటి బానిసలతోనే దేశానికి నష్టం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసారు. దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్ల పట్ల బీజేపీకి విధానం లేదని, రాహుల్ గాంధీ మీద మాట్లాడే అర్హత బీజేపీ నేతలకు లేదని ఆయన అన్నారు. బీజేపీ నేతలు ఎవరైనా దేశ స్వాతంత్రంలో పాల్గొన్నారా..? అంటూ ప్రశ్నించారు. పాకిస్తాన్ కు సమాచారం ఇచ్చిన కేంద్ర మంత్రి దేశ ద్రోహి కాదా..? కిషన్ రెడ్డి నల్లి కుట్ల లెక్క ఉంటాడని ఘాటు వ్యాఖ్యలు చేసారు. బీజేపీ కాదు.. బూతు జనతా పార్టీ, నీఛాతి నీచమైన బాషా.. సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని ఆయన అన్నారు.

# భాగ్యనగరంలో పెళ్లి పేరుతో మాయ లేడీలు..

- పెళ్లి పేరుతో మోసం..
- వృద్ధులను టార్గెట్ చేస్తూ ఇద్దరు మహిళలు మోసాలు.
- మహంకాళి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు.

**హైదరాబాద్ మే 20(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ నగరంలో మరో కొత్త రకమైన మోసం వెలుగులోకి వచ్చింది. పెళ్లి పేరుతో వృద్ధులను టార్గెట్ చేస్తూ ఇద్దరు మహిళలు మోసాలకు పాల్పడుతున్న ఘటన మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సంపన్నులు, రిటైర్మెంట్ అయినా వృద్ధులను లక్ష్యంగా చేసుకుని వారు మ్యారేజ్ బ్యూరో పేరుతో ప్రకటనలు ఇస్తూ మోసం చేస్తున్నారు ఇద్దరు మహిళలు. తాజాగా ఓ వృద్ధుడు వీరి ఉచ్చులో పడ్డాడు. పెళ్లికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఆయన పెళ్లి అని నమ్మి మోసపోయాడు.

అంతేకాకుండా, పెళ్లి షాపింగ్ పేరుతో ఇద్దరు మహిళలు అతని నుండి రెండు లక్షల రూపాయలు తీసుకున్నారు. పెళ్లి కోసం ప్రత్యేకంగా డ్రెస్సులు కూడా కొనిపించుకున్నారు కూడా. ఇక అన్ని సెట్ అనుకోని పెళ్లికి సిద్ధంగా బట్టలు వేసుకుని ఎదురుచూస్తున్న వృద్ధుడుకి, చివరకు పెళ్లికూతురు సమయానికి రాకపోవడంతో మోసపోయానని గ్రహించాడు. దీనితో మహంకాళి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాడు. అక్కడ తనకు జరిగిన మోసాన్ని ఫిర్యాదు రూపంలో తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ప్రస్తుతం ఆ ఇద్దరు మహిళలు పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు గాలింపు చేపడుతున్నారు. మ్యారేజ్ బ్యూరోలు, పెళ్లి ప్రకటనల విషయంలో ముందుగానే పూర్తి సమాచారం సేకరించకపోతే ఇలాంటి మోసాలకు బలికావాల్సిందే.

# అనుకున్నదొక్కటి.. అయినదొక్కటి..

- అందాల పోటీలకు ముందుకురాని స్పాన్సర్లు
- ప్రభుత్వం మీదనే నిర్వహణ భారం
- సర్కారు చెప్తున్నది 27 కోట్లే
- ఎంతవుతున్నదో అంతుపట్టని వైనం




**హైదరాబాద్ మే 20(ప్రజాక్షేత్రం):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఆతిథ్యమిస్తున్న మిస్ వరల్డ్ పోటీలకు స్పాన్సర్లు ఎవరూ ముందుకురాలేదని తెలిసింది. పోటీల ముగింపు సమయం దగ్గర పడుతున్నా ఒక్క స్పాన్సర్ కూడా ముందుకురాలేదని సమాచారం. పోటీల నిర్వహణకు ప్రభుత్వ వాటాగా ఖర్చు చేయాల్సిన సొమ్ము మొత్తం ప్రజాధనం నుంచే భరించాల్సి వస్తున్నది.

మిస్ వరల్డ్ పోటీలకు సుమారు రూ.54 కోట్ల వరకు ఖర్చవుతుందని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో 50 శాతం అంటే రూ.27 కోట్ల వరకు మిస్ వరల్డ్ నిర్వహణ సంస్థ భరిస్తుందని, మిగతా సగం ప్రభుత్వం సర్దుబాటు చేస్తుందని అధికారులు వెల్లడించారు. ఇవన్నీ పైకి చెప్తున్న లెక్కలేనని, ఖర్చు చాలారెట్లు ఎక్కువగా ఉంటుందని ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, ఈవెంట్ నిర్వహణ సంస్థలు అంచనా వేస్తున్నాయి.

**అనుకున్నదొక్కటి.. అయినదొక్కటి!**

ప్రభుత్వం ఖజానాపై భారం పడకుండా వాణిజ్య సంస్థల సహకారంతో మిస్‌వరల్డ్ పోటీలను అట్టహాసంగా నిర్వహించేందుకు పర్యాటకశాఖ ద్వారా ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిసింది. మే 10 నుంచి 31 వరకు పోటీదారులతో భారీ ఎత్తున కార్యక్రమాల నిర్వహణకు అధికారులు కార్యాచరణ రూపొందించారని సమాచారం. ఏ కార్యక్రమానికి ఎవరిని స్పాన్సర్‌గా ఎంపిక చేయాలి? ఏ మేరకు నిధులు సమీకరించాలి? అని కూడా నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది.

సదరు వాణిజ్య సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపినప్పటికీ స్పాన్సర్‌షిష్ చేయడానికి ఏ ఒక్క సంస్థ కూడా ముందుకురాలేదని అధికారులు నిట్టూరుస్తున్నారు. మిస్‌వరల్డ్ పోటీలతో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పర్యాటక కేంద్రాలు, చారిత్రక ప్రాశస్త్యం కలిగిన ప్రాంతాలు, హస్తకళా ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు పరిచయం చేయంతో పాటు తమ సంస్థలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందని జాతీయ బ్యాంకులు, ప్రైవేట్ విద్యా సంస్థలు, ఇతర వ్యాపార వాణిజ్య సంస్థలకు అధికారులు వివరించారు.

**అధికారుల మీద నింద**

రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, భారత్‌పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వా తావరణం, రాష్ట్రం దివాలా తీసిందని స్వ యంగా సీఎం ప్రకటన చేయటం వంటి కా రణాలతో స్పాన్సర్లు ముందుకు రానట్టు విశ్లేషకులు చెప్తున్నారు. స్పాన్సర్‌షిప్ చేయటానికి ఎవరూ ముందుకు రాలేదనే విషయం బయటికి వస్తే.. ప్రభుత్వ పెద్దలపై విమర్శలు వస్తాయనే ఆలోచనతో ఫెయిల్యూర్‌ను అధికారుల మీదకు నెట్టుతున్నట్టు సచివాలయం వర్గాలు చర్చించుకుంటున్నాయి. స్పాన్సర్స్ కోసం ముందుకు వచ్చిన కొన్ని వాణిజ్య సంస్థల ప్ర తినిధులతో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే వాళ్లు వెనకి వెళ్లిపోయారంటూ ప్రచారం చేయించి, తమపై నిం దలు వేసేందుకు ‘ముఖ్యనేత’లు రంగం సి ద్ధం చేశారని సందేహంగా ఉందని అధికారులు చెప్తున్నారు.

## ఏసీ కంప్రెషర్ల పేలుడుతోనే..
# గుల్జార్ హౌస్ ప్రమాదం..

- నిర్ధారించిన అగ్నిమాపక, విద్యుత్ శాఖ
- గుల్జార్ హౌస్ లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 17 మంది మృతి.
- భవనంలో మొత్తం 14 ఏసీలు
- ఏసీ యూనిట్‌లోని కంప్రెసర్ పేలినట్లు నిర్ధారించిన అధికారులు.

**హైదరాబాద్ మే 20(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ లోని గుల్జార్ హౌస్ లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం అందరినీ కలచివేసింది. ఈ ప్రమాదంలో 17 మంది ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఓ భవనంలో సంభవించిన ఈ ప్రమాదం నేపథ్యంలో ప్రభుత్వంతో పాటు అనేక దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగాయి. ప్రభుత్వం ఇప్పటికే హై లెవెల్ కమిటీని ఏర్పాటు చేసి విచారణ ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇక ప్రమాదం జరిగిన వెంటనే క్లూస్, ఫోరెన్సిక్ టీంలు ఘటన స్థలానికి చేరుకుని ఇంటి లోపలికి వెళ్లి విచారణ చేపట్టాయి. భవనంలో ప్రమాదానికి గల అసలు కారణాన్ని నిర్ధారించే ప్రయత్నంలో అధికారులు కీలక వివరాలను కనుగొన్నారు.

అధికారుల వివరాల ప్రకారం, గుల్జార్ హౌస్ భవనంలో మొత్తం 14 ఏసీలు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో ఏదో ఏసీ యూనిట్‌లోని కంప్రెసర్ ఒక్కసారిగా పేలినట్లు నిర్ధారణకు వచ్చారు. ఈ పేలుడు తీవ్రమైన అగ్ని ప్రమాదానికి దారితీసిందని అధికారులు తెలిపారు. పేలుడు తీవ్రతకు భవనం మొత్తం తునాతునకలైనట్లు వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ టూ అంతస్తులతో నిర్మించిన భవనం మొత్తం ప్రమాదంతో తీవ్రంగా దెబ్బతిన్నట్లు అధికారులు వెల్లడించారు. మూడంతస్తుల భవనంలోని వస్తువులు అన్నీ పనికి రాకుండా పోయాయి. గోడలన్నీ పగిలిపోయినట్లుగా, ఫ్లోర్లలో వేడి ప్రభావంతో బీటలు పడినట్లుగా గుర్తించారు. అలాగే టైల్స్, మార్బుల్స్ కూడా పూర్తిగా ధ్వంసమయ్యాయని నివేదికలు చెబుతున్నాయి.

ఈ ప్రమాదం నేపథ్యంలో భవన నిర్మాణ నాణ్యతపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కంప్రెసర్ పేలుడు ఎంత తీవ్రమైనా, భవనం అంతటి స్థాయిలో ధ్వంసం కావడం వెనుక నిర్మాణంలో లోపాలున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై కూడా అధికారులు విచారణ జరుపుతున్నారు. 17 మంది ప్రాణాలు కోల్పోయిన ఈ విషాద ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ఇప్పటికే హై లెవెల్ కమిటీ ఏర్పాటు చేసి పూర్తి నివేదిక కోరింది.



## జోనల్ కార్యాలయం ఎదురుగా అక్రమ నిర్మాణం

**ప్లానింగ్ సెక్రెటరీ సహకారంపై ఆరోపణలు**

**గాజువాక, మే 20(ప్రజాక్షేత్రం):** గాజువాక జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా జరుగుతున్న ఒక అక్రమ నిర్మాణం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఎటువంటి అనుమతులు లేకుండా మూడు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారని దీనికి ప్లానింగ్ సెక్రెటరీ సహకరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మధ్యవర్తుల ద్వారా అధికారులకు ముడుపులు అందజేసి నిబంధనలను తుంగలో తొక్కి నిర్మాణం సాగిస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణంపై స్థానికులు జీవీఎంసీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా వారు స్పందించడం లేదని తెలుస్తోంది. దీంతో జీవీఎంసికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోందని పలువురు ప్రశ్నిస్తున్నారు. అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ నిర్మాణంపై ఉన్నత అధికారులు దృష్టి సారించాలని సహకరిస్తున్న అధికారులపై మరియు అక్రమ నిర్మాణదారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## జోనల్ కార్యాలయం ఎదురుగా అక్రమ నిర్మాణం

**ప్లానింగ్ సెక్రెటరీ సహకారంపై ఆరోపణలు**

**గాజువాక,మే 20(ప్రజాక్షేత్రం):** గాజువాక జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా జరుగుతున్న ఒక అక్రమ నిర్మాణం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఎటువంటి అనుమతులు లేకుండా మూడు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారని దీనికి ప్లానింగ్ సెక్రెటరీ సహకరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మధ్యవర్తుల ద్వారా అధికారులకు ముడుపులు అందజేసి నిబంధనలను తుంగలో తొక్కి నిర్మాణం సాగిస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణంపై స్థానికులు జీవీఎంసీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా వారు స్పందించడం లేదని తెలుస్తోంది.దీంతో జీవీఎంసికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోందని పలువురు ప్రశ్నిస్తున్నారు. అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ నిర్మాణంపై ఉన్నత అధికారులు దృష్టి సారించాలని సహకరిస్తున్న అధికారులపై మరియు అక్రమ నిర్మాణదారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గ్రేటర్ విశాఖ డిప్యూటీ మేయర్‌గా
# దల్లి గోవింద్ రాజు ఎన్నిక

**విశాఖపట్నం,మే 20( ప్రజాక్షేత్రం):**గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) డిప్యూటీ మేయర్‌గా దల్లి గోవింద్ రాజు ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో మొత్తం 59 మంది కార్పొరేటర్లు హాజరయ్యారు. కోరం పూర్తయిన నేపథ్యంలో ఎన్నికను జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ సమక్షంలో నిర్వహించారు. ఎన్నిక ప్రక్రియ పూర్తైన అనంతరం జెసి మయూరి అశోక్, దల్లి గోవింద్ రాజును డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా అధికారులు,పార్టీ నాయకులు గోవింద్ రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు.







# పెందుర్తి 163 సర్వే నెంబర్ లో చెరువు కబ్జా

- గతంలో ప్రజా ఉపయోగల కోసం అభివృద్ధి చేస్తామన్న చెరువు ఇదే రెవెన్యూ అధికారులకు
- అధికారపార్టీ నాయకులకు భారీగానే ముడుపులు అందాయని విమర్శ
- కలెక్టర్ ఆఫీస్ లో ప్రజా సమస్యల పరిష్కారం పై చిత్తశుద్ధి ఏది?
- టిడిపి ప్రభుత్వంలో మాత్రమే కబ్జాదారులకు అండదండలు అని స్థానికుల విమర్శ

**పెందుర్తి, మే 20(ప్రజాక్షేత్రం):**

పెందుర్తి మండలం సుజాతనగర్ ప్రాంతంలోని కార్మిక నగర్ 163 సర్వే నెంబర్ లో భూకబ్జాలకు అదుపు లేకుండా పోతుంది. ఇక్కడ ఉన్న చెరువు ప్రాంతం రెవెన్యూ భూమి కావడంతో జీవీఎంసీ పూర్తిగా పట్టించుకోవడం మానేసింది. రెవెన్యూ భూమిని కాపాడ వలసిన పెందుర్తి మండల రెవెన్యూ కార్యాలయం అధికారులు పూర్తిగా చేతులెత్తేశారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కాలంలో కార్మిక నగర్ చెరువులో ఒక్క అంగుళం కూడా కబ్జాకు గురి కాలేదు. అంతేకాకుండా. ప్రభుత్వం నుండి సుమారు నాలుగు కోట్ల రూపాయలు నిధులు కేటాయించి చెరువును ప్రక్షాళన చేసి, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి, మధ్యలో నీరు నిలవ ఉంచితే చుట్టూ ఉన్న ప్రాంతవాసులకు భూగర్భ జలాలు ఉపయోగపడతాయని ఆలోచనతో గత ప్రభుత్వంలోనే కొంత సొమ్ము ఖర్చుపెట్టి పూడికలు తీయించి, హద్దులు వేయించారు. పూడిక తీసిన వెంటనే చెరువు ప్రాంతం అంతా చదును చేయడంతో కబ్జాదారుల కళ్ళు పడ్డాయి. ఒకేసారి వందల కొలది స్థానికేతరులు వచ్చి తాళ్ళు కట్టే పందిర్లు వేశారు. రెవెన్యూ తహసిల్దారు పెద్దగా పట్టించుకోలేదు. పత్రికలలో వార్తలు వచ్చేసరికి గతం లో ఉన్న విశాఖపట్నం ఆర్డీవో హుస్సేన్ కబ్జాదారులతో మాట్లాడే మీకు నివాసాలు లేని వాళ్ళు ఎవరైనా ఉంటే అప్లికేషన్లు, ఆధార్ కార్డులు ఇవ్వండి. మీకు మరో దగ్గర నివాసాలు ఏర్పాటు చేస్తాము. కానీ ఈ స్థలాన్ని పూర్తిగా విడిచి పెట్టాలని, ఖాళీ చేయాలని హెచ్చరించారు. అప్పటికి కూడా రెవిన్యూ ఆఫీసులో చలనం రాలేదు. అంతలోనే ఎలక్షన్లు వచ్చాయి. కొత్త ప్రభుత్వం వచ్చింది. కబ్జాదారులకు మరింత ధైర్యం వచ్చింది. స్థానిక ఎమ్మెల్యే భూ కబ్జాలకు తావే లేదని, ప్రభుత్వ వారు భూమిని కబ్జా చేసిన వాళ్లను అరెస్టులు చేస్తామని ఊకదంపుడు. ప్రసంగాలు చేస్తుంటారు. కానీ చర్యలు శూన్యం. ఇదే చెరువు కబ్జాపై కలెక్టర్ ఆఫీస్ లోను, రెవెన్యూ కార్యాలయంలోనూ, పదుల కొలది ఫిర్యాదులు ఉన్నప్పటికీ ఎందుకు ప్రభుత్వాధికారులు పట్టించుకోలేదు అన్నది ప్రశ్నగానే మిగిలిపోతుంది. ఏమైనప్పటికీ కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే అండదండలతో ఈ కబ్జా కొనసాగుతుందనేది స్థానికులలో గుసగుసలు వినిపిస్తున్నాయి. కబ్జా చేసిన స్థలాలను పూర్తి నివాసాలుగా షెడ్లు నిర్మిస్తుంటే రెవెన్యూ అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదు. ఈ నిర్మాణాల కోసం పెందుర్తి తహసిల్దార్ కు, స్థానిక అధికార పార్టీ నాయకులకు భారీగానే ముడుపులందుతున్నాయి అని స్థానికులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. కళ్ళ ముందు ఒకేసారి ఎకరాల స్థలము కబ్జా చేసి నిర్మాణాలు చేస్తుంటే రెవెన్యూ అధికారులకు, అధికార పార్టీ నాయకులకు ఎందుకు కనిపించలేదు అన్నది ప్రధాన ప్రశ్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార ము కోసం ఏర్పాటు చేసిన (పిజిఆర్ఎస్)లో సుమారు పది ఫిర్యాదులకు పైగా ఈ సమస్యపై ప్రజలు అడిగినప్పటికీ ఏ ఒక్కరికి ఏ రకంగా సమాధానం రాలేదు. అని ఫిర్యాదుదారులు పీజీఆర్ఎస్ పై పెదవి విరుస్తున్నారు. సాక్షాత్తు జిల్లా మెజిస్ట్రేట్ అయిన కలెక్టర్ ఆఫీస్ లో వచ్చిన ఫిర్యాదుకు కూడా పరిష్కారం రాకపోతే చిన్న చిన్న సమస్యల కోసం వచ్చిన ఫిర్యాదులు ఎలా పరిష్కరిస్తారని అధికారులే ఆలోచన చేసుకోవాలి. పెందుర్తి రెవెన్యూలో ప్రభుత్వ భూమి కబ్జాల విషయంలో తహసీల్దారు పూర్తిగా సహకరిస్తున్నారని స్థానికులలో భారీగానే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు. అధికార పార్టీ నాయకులు కలిసి నిర్ణయం తీసుకొని పీజీఆర్ఎస్ లో వచ్చిన ఫిర్యాదులకు పరిష్కారం చూపిస్తూ, ఇలాంటి భూకబ్జాలకు చెక్ పెట్టాలని ఇలాంటి ప్రభుత్వ స్థలాలను ప్రజా ఉపయోగాలు కోసం ఉపయోగించాలని, స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.





## వలిగొండ ఏపీఓ కార్యాలయం ముందు ధర్నా

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి**

**వలిగొండ,మే 20(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల కేంద్రంలోని ఏపీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున తెలంగాణ వ్యవసాయక కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బోళ్ళ యాదగిరి ,జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, మాట్లాడుతూ ఉపాధి హామీ పథకములో పనిచేస్తున్న కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనేక గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేక కూలీలకు పనులు కల్పించలేని పరిస్థితి ఏర్పడ్డాయని అన్నారు. ఫీల్డ్అసిస్టెంట్ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.కూలీలకు ప్రమాదవశత్తు గాయాలు జరిగితే ఉచిత వైద్యం అందించాలని ప్రమాదంలో చనిపోయిన వారికి పది లక్షల రూపాయలు చెల్లించాలని కూలీలకు రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం ఏపీఓ టీ పరిషరాములకు, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ ధర్నాల్లో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల నాయకులు వేముల లక్ష్మయ్య,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,కొండ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్ర నగర్ లో బహుళ అంతస్థులు అక్రమ నిర్మాణం

- అధికారుల అవినీతికి నిదర్శనం
- జోన్ 8 పరిధిలో ఉన్న గోపాలపట్నం సమీపాన ఇంద్ర నగర్ లో అడ్డగోలు నిర్మాణం
- జి ప్లస్ వన్ కు మాత్రమే అనుమతి
- కానీ నిర్మాణంలో మాత్రం జి ప్లస్ టు అధికారుల సలహాతో బిల్డింగ్ వైట్ వాష్..



**గోపాలపట్నం,మే 20(ప్రజాక్షేత్రం):**

జీవీఎంసీ,జోన్ 8 పరిధిలో ఉన్న గోపాలపట్నం సమీపంలో గల ఇంద్ర నగర్ లో జి ప్లస్ వన్కు మాత్రం అనుమతి ఇవ్వగా ప్రస్తుతం జి ప్లస్ టుగా నిర్మాణం పూర్తి చేశారు.జీవీఎంసీ అనుమతులకు విరుద్ధంగా మూడవ అంతస్తు నిర్మించి దానికి విని వెంటనే వైట్ వాష్ కూడా వేశారు. ఇదంతా టౌన్ ప్లానింగ్ లోని సిబ్బంది సలహా మేరకు జరిగినట్లుగా స్థానికులు ఆరోపిస్తున్నారు. అవినీతికి అలవాటు పడ్డ అధికారులు ఇటువంటి చర్యలకు పాల్పడటం ద్వారా జీవీఎంసీ కి రావలసిన ఆదాయానికి పూర్తిగా గండి కొడుతున్నారు. స్థానిక సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ కూడా ఈ బిల్డింగ్ వ్యవహారంలో తన చేతివాటాన్ని ప్రదర్శించినట్లుగా తెలిసింది. అందు వల్ల అనుమతి లేకపోయినా మరో అంతస్తు నిర్మించే దానికి వైట్ వాష్ కూడా వేయడం స్థానికులకు విస్మయం కలిగించింది.ఈ వ్యవహారంలో కింద నుంచే పై స్థాయి వరకు అందరికీ ముడుపుల అందినట్లుగా తెలుస్తుంది స్థానికంగా ఉన్న కొంతమంది వ్యక్తుల సహకారంతో ఈ వ్యవహారాన్ని నడిచినట్లుగా తెలిసింది. రాజకీయ అండతో ఇటువంటి నిర్మాణాలకు అధికారులు మొగ్గు చూపుతున్నారని ఈ బిల్డింగ్ చూస్తే అర్థమవుతుంది.తక్షణం అనుమతి లేకుండా మూడో అంతస్తు నిర్మించిన ఈ భవనంపై టౌన్ ప్లానింగ్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




## ఉగ్రవాదుల చర్యలను పసిగట్టడంలో కేంద్రం విఫలం

- మతోన్మాద విధానాలతో లౌకికత్వానికి ప్రమాదం
- ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్

**నర్సంపేట,మే 20(ప్రజాక్షేత్రం):**దేశంలో ఉగ్రవాదుల పన్నాగాలను పసిగట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని ఈ క్రమంలోనే పహెల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదుల పైశాచిక దాడి జరిగిందని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. మంగళవారం రోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య ఎంసిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం కామ్రేడ్ షేక్ నజీర్ అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులు కర్షకులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆదాని అంబానీ లాంటి పెట్టుబడుదారులు ఎదేచ్ఛగా దేశ సంపదను అనుభవిస్తున్నారని శ్రమజీవులకు ఎలాంటి కనీస సౌకర్యాలు తగిన విధంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు మరోవైపు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి దేశ లౌకికత్వాన్ని సమగ్రతను దెబ్బతీసేందుకు మతపరమైన విధానాలకు చర్యలు చేపట్టడం ఆందోళన కలిగిస్తున్నదని ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక తరగతులకు తీరని నష్టం జరుగుతున్నదని అలాగే దేశాన్ని రక్షించాల్సిన కీలక బాధ్యతను నిర్వర్తించాల్సిన పాలకులు అది విస్మరించి తగిన విధంగా భద్రతను ఏర్పాటు చేయకుండా, నియామకాలు చేపట్టకుండా, ఉగ్రవాదులు పర్యాటకుల ప్రాణాలు బలి కొనడానికి కారణమయ్యారని ఆరోపించారు.ఏ లక్ష్యం లేకుండానే పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించి ఎంతో సాధించామని ప్రకటించుకోవడం సిగ్గుచేటు అన్నారు.ఏ రకమైన మతోన్మాదం అయినా ప్రజలకు తీవ్రమైన హాని కలిగిస్తుందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష సామాజిక ప్రజా సంఘాలు రాజకీయాలకతీతంగా ప్రజలను సమీకరించి ఉద్యమాలను చేపట్టేందుకు శ్రీకారం చుట్టాలని అందులో ఎంసిపిఐ యు కార్యకర్తలు ముందు ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశానికి ముందు ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన పర్యటకుల మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి వనం సుధాకర్ కుంభం సుకన్య వసుకుల మట్టయ్య వరికుప్పల వెంకన్న గోనె కుమారస్వామి పెద్దారపు రమేష్ ఎన్ రెడ్డి హంసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వెలువర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**వలిగొండ,మే 20(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలంలోని వెలువర్తి. మరియు,నాగారం, గ్రామాలలో పిఎసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.హేమాలీలు లారీల కొరత ఏమాత్రం లేకుండా చూడాలని వెంటనే అధికారులను ఆదేశించారు, రైతుల ఇబ్బందులు పడకుండా తక్షణమే చర్య చేపట్టాలని సూచించారు .ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అభివృద్ధి సమీక్ష మండలి సమావేశం

**ఏలూరు జిల్లా,మే 20 (ప్రజాక్షేత్రం):**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అభివృద్ధి సమీక్ష మండలి సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా మంత్రి కోలుసు పార్థసారధి,కలెక్టర్ వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ ధరిత్రి రెడ్డి తో పాటు చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పాల్గొని పలు అంశాలపై మాట్లాడడం జరిగింది.నియోజకవర్గ అభివృద్ధికి సహకరించవలసిందిగా ఇన్చార్జి మంత్రి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ను కోరారు.



## హైదరాబాద్‌కి చెందిన తొలి జాబ్ టెక్ కంపెనీ 'టెక్‌గ్రాడ్స్' బ్రోచర్ ను విడుదల చేసిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**శంకర్ పల్లి మే 20(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మున్సిపాలిటీకి చెందిన కొత్త పల్లి రవీందర్ 14 సంవత్సరాల ఐటీ పరిశ్రమ అనుభవం తర్వాత తన ఉద్యోగానికి రాజీనామా చేసి, ఐటీ రంగం కోసం టెక్‌గ్రాడ్స్ అనే నూతన స్టార్టప్‌ను ఇటీవల స్థాపించారు. హైదరాబాద్‌కి చెందిన తొలి జాబ్ టెక్ కంపెనీ 'టెక్‌గ్రాడ్స్' బ్రోచర్ ను మంగళవారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నగరంలోని ఆయన నివాసంలో విడుదల చేశారు. టెక్‌గ్రాడ్స్ వ్యవస్థాపకుడిని అభినందిస్తూ తన నియోజకవర్గం నుంచి వచ్చిన ఈ సామాజిక ప్రేరణతో కూడిన స్టార్టప్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఎంపీ రవీందర్ ను ఆకాంక్షించారు. రవీందర్ మాట్లాడుతూ టెక్‌గ్రాడ్స్ లక్ష్యం డిగ్రీ, బీఈ., బీటెక్ విద్యార్థులు, ఐటీ ఆసక్తిగల అభ్యర్థులకు నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శనం, ఇంటర్న్‌షిప్స్, జాబ్ రెడీనెస్, టాప్ ఎంఎన్సీ కంపెనీల్లో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం. ఈ సంస్థ విద్యా వ్యవస్థ, ఐటీ పరిశ్రమ మధ్య గల నైపుణ్య ఖాళీని పూడ్చేందుకు ఐటీ పరిశ్రమ నిపుణుల సహకారంతో ప్రత్యేకమైన ప్రోగ్రామ్స్‌ను రూపొందించింది. ఉద్యోగంలో ఉన్న ఐటీ నిపుణులకు కూడా తక్కువ సమయంలో కెరీర్‌ను అభివృద్ధి చేసుకునే విధంగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ప్రోగ్రామ్‌లు అందిస్తున్నారు. టెక్‌గ్రాడ్స్ కేవలం ఉద్యోగం పొందడానికే కాకుండా, ఐటీ రంగంలో విజయవంతంగా ఎదగడానికి అవసరమైన సమగ్ర మద్దతును అందించే జాబ్ టెక్ ప్లాట్‌ఫార్మ్. ఈ సంస్థ సేవలను పొందదలచిన వారు వెబ్‌సైట్ www.tekgrads.com లేదా మెయిల్ ఐడి support@tekgrads.com ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు.

## నేడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**పాల్గొననున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి మే 20(ప్రజాక్షేత్రం):** నేడు బుధవారం రోజు ఉదయం 9 గంటలకు వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం ఆర్ఎఫ్, లబ్ధిదారులకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, చెక్కుల పంపిణీ చేయనున్నారు. కావున ఇట్టి కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల, గ్రామాలకు చెందిన లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పెద్దలు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డీసీసీబీ జిల్లా అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంధాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, పెబ్బేర్ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదని రెడ్డి, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎన్ఎస్ యుఐ సంఘం నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## విచ్చలవిడిగా పల్లెల్లో బెల్ట్ దందా...!

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 20,(ప్రజాక్షేత్రం):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ, తాళ్లపల్లి, మక్తగూడ, పోతుగల్, రుద్రారం, సీతారాంపూర్, తిమ్మారెడ్డి గూడ, రేగడి దోస్వాడ, తదితర గ్రామాల్లో బెల్ట్ షాపుల్లో ఉదయం 6 గంటలకి విచ్చలవిడిగా మందు అమ్ముతున్నట్లు సమాచారం, బెల్ట్ షాపులో ఒక క్వార్టర్ వద్ద 30 రూపాయలు అదనంగా సంపాదిస్తున్నారని ప్రతిరోజు కూలి పని చేసుకునేవారు. ఉదయం 6 గంటలకి బెల్ట్ షాపులకు వెళ్లి వారు ఒక క్వార్టర్ తీసుకుంటే అదనంగా 30 రూపాయలు చెల్లించ వాలసిందేనన మత్తును సేవించే మందు ప్రియులు ఆలోచనల పడ్డారు. నాగర్ గూడ, గ్రామానికి అర కిలోమీటకలిపిదూరం కూడా లేని వైన్స్ అక్కడ ప్రభుత్వం ధర్నాకు అమ్ముతున్నప్పటికీ మరి ఇక్కడ ఒక క్వార్టర్ దగ్గర తీసుకోవడం ఎంతవరకు సమంజస మనీ, వారు తీవ్రంగా బెల్ట్ షాపులు యజమానులపై ధ్వజమెత్తుతున్నారు అసలు ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఈ తతంగం జరుగుతుందని ఎక్సైజ్ అధికారులకు బెల్ట్ షాపులు, అమ్మే వారు మామూలు, ముట్టిస్తున్నట్లు దీంతో వారు పర్యవేక్షణలోపించిందని ఆయా, గ్రామాల మహిళలు మండిపడుతున్నారు. ప్రతిరోజు తమ భర్తలు కష్టపడినప్పటికీ, రోజు ఉదయాన్నే బెల్ట్ షాపుల్లో అమ్మే మందుకు బానిస అయిపోయారని, దీంతోపాటు తమ పిల్లలకు తినడానికి తిండి కూడా లేని అవస్థలు పడుతున్నామన్నారు, ఈ విషయం పై ఎక్సైజ్ అధికారులు చొరవ చూస్తే బెల్ట్ షాపుల్లో మద్యం బందు చేయాలని ప్రజల జీవితాలను బాగు చేయాలని ఆయా గ్రామాల మహిళలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



# నైపుణ్య అభివృద్ధి శిక్షణతో ఉపాధి అవకాశాలు పెంపు

- **రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.**
- **త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సర్వే నిర్వహణ.**
- **సింగరేణి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు.**



**పెద్దపల్లి బ్యూరో,మే20(ప్రజాక్షేత్రం):**

వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని రాష్ట్ర ఐ.టి ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం రామగుండం3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టి.సి నందు సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ (నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం)ను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్,స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ జె.అరుణశ్రీ, రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిరుద్యోగ యువతీ యువకులలో వృత్తి నైపుణ్యత పెంచి,ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం వివిధ ఏరియాలలో ఇలాంటి శిక్షణా కేంద్రాలు నిర్వహిస్తుందన్నారు.ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా సుమారు 38 కోర్సుల లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వబడుతుందని,అలాంటి శిక్షణా కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు.నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు.శిక్షణ పొందే అభ్యర్థులు సర్టిఫికెట్ కోసమే కాకుండా, పూర్తిస్థాయిలో శిక్షణ పొంది నిజమైన నైపుణ్యాన్ని సాధించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని అన్నారు.రాష్ట్రంలో త్వరలో స్కిల్ సర్వే నిర్వహించి, నిరుద్యోగులకు వివిధ విభాగాలలో ఉన్నటువంటి నైపుణ్యత ఆధారంగా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.సింగరేణి యాజమాన్యం ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాన్ని ఒక కళాశాలగా అభివృద్ధి చేసి,ఇక్కడి నుండే నియామకాలు చేపట్టే విధంగా కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్,హెచ్.ఆర్.డి. విభాగం జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి,రామగుండం1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు,గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాజ్ కుమార్,ప్రాతినిధ్య సంఘ నాయకులు కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.నరసింహులు,ఎస్వోటుజిఎం బి.వి.సత్యనారాయణ,వివిధ గనుల,విభాగాల అధిపతులు,అధికారులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమందడి మండల అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడి ఎన్నిక



- **ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య వారధిగా ఉంటా.**
- **ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తా.**
- **నక్క కృష్ణ యాదవ్ అఖిలపక్ష ఐక్యవేదిక మండల అధ్యక్షుడు**

**పెద్దమందడి మే 20(ప్రజాక్షేత్రం):** పెద్దమందడి మండల కేంద్రంలో, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్, ఆధ్వరంలో మండల అధ్యక్షుడి గా, అల్వాల గ్రామానికి చెందిన, నక్క కృష్ణ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అవినీతి అంతం కావాలి. మట్టి, ఇసుక, మాఫియా, అంతం కావాలి. ప్రజా సమస్యలపైనే దృష్టి పెట్టాలి. అధికారులకు ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చిన అఖిలపక్ష ఐక్యవేదిక మండల కమిటీ వేసిన, అనంతరం సతీష్ యాదవ్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ... అఖిలపక్ష ఐక్యవేదిక వారోత్సవాల్లో భాగంగా మండల కమిటీలు వేస్తూ, మంగళవారం పెద్ద మందడి మండలంలో, కృష్ణ యాదవ్ ను అధ్యక్షునడి గా ప్రకటించి, ఆయనతో పాటు ప్రధాన కార్యదర్శిగా చెన్నకేశవులను, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం ను, నియమించామని, రాబోవు రోజుల్లో పెద్దమందడి మండలంలో ప్రజల తరపున ఈ కమిటీ పోరాడుతుందని ప్రజా సమస్యలపై వినూత్నంగా పోరాడుతుందని, గ్రామ కమిటీలు కూడా మండల కమిటీ వేస్తుందని. అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తుందని ఈనెల 24న జరిగే మాజీ ఎమ్మెల్యే జయ రాములు గారి వర్ధంతిని అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు కుల సంఘాలు విధిగా పాల్గొని ఘనంగా నివాళులు అర్పించాలని సతీష్ యాదవ్ పిలుపునిచ్చారు. నక్క కృష్ణ యాదవ్ మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి, నన్ను పెద్దమందడి మండల ఐక్యవేదిక అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు, ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ వారందరి సహకారంతో, పెద్దమందడి మండల పరిధిలోని ఉన్నటువంటి ప్రజల సమస్యల పట్ల, సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని, అదేవిధంగా ప్రజా సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు, జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు. వారోత్సవాల్లో భాగంగా అన్ని మండల కమిటీలు జూన్ 1 లోగా పూర్తి చేసుకుంటామని ఆ తర్వాతనే ప్రజా సదస్సు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, తో పాటు పెద్దమందడి మండల నూతన అధ్యక్షుడు నక్క కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, శ్రీశైలం, వెంకటేశ్వర్లు గౌనికాడి యాదయ్య, పుల్లన్న యాదవ్, బొడ్డుపల్లి సతీష్, సంద రామస్వామి, కురుమూర్తి, శివకుమార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో "సిందూర్ "స్ట్రీట్ ఏర్పాటు

**కామారెడ్డి ప్రతినిధి, మే 20(ప్రజాక్షేత్రం):** భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా దేశ ప్రజానీకం అండగా నిలిచింది. జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం లో... యాత్రికులపై ఉగ్రవాదులు చేసిన దాడికి ప్రతిగా మన దేశం పాకిస్తాన్ లోని.. ఉగ్ర శిబిరాలపై మన దేశ సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో దాడి చేసి... ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. మన మన సైనికులకు మద్దతుగా దేశ ప్రజానికం మద్దతు ప్రకటించింది. ఆపరేషన్ సింధుర్ సక్సెస్ అయిన నేపథ్యంలో దీన్ని శాశ్వతంగా గుర్తుంచుకోవాలనే ఉద్దేశంతో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని.. ఓ వీధికి సింధూర్ స్ట్రీట్ గా స్థానికులు నామకరణం చేసుకున్నారు. కామారెడ్డి లోని అశోక్ నగర్ కాలనీలో ఉన్న ఓ ఏరియాకు సిందూర్ స్ట్రీట్ గా నామకరణం చేయడమే కాకుండా.. శాశ్వతంగా గుర్తుంచుకునేందుకు బోర్డును ఏర్పాటు చేశారు.. దేశానికి మద్దతు ఇవ్వడమే కాకుండా.. సైనికుల పోరాట ప్రతిమను అనుక్షణం గుర్తుంచుకోవాలని, భవిష్యత్తు తరాల వారికి మన పోరాట ప్రతిమను తెలియజెప్పే ఉద్దేశంతోనే తమ వీధికి సింధూర స్ట్రీట్ గా పేరు పెట్టుకున్నట్లు ప్రతినిధులు తెలిపారు.. బోర్డును ఏర్పాటు చేసి దానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రాంరెడ్డి, ఆనంద్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేశం, తిరుపతి గౌడ్, లింబాద్రి, రామచందర్ గౌడ్, కృష్ణంరాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.







## కొండకల్ గ్రామంలో ఉన్నత పాఠశాల నిర్మాణం జాప్యం

**విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితంలో**

**శంకర్ పల్లి మే 20(ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో రేడియల్ రోడ్ ఎక్స్టెన్షన్ 7 ప్రాజెక్ట్ నిర్మాణం కొనసాగుతున్న నేపథ్యంలో, గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కూల్చివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, పాత పాఠశాలను తొలగించే ముందు కొత్త భవనాన్ని నిర్మించాలన్న హామీ ఇంకా నెరవేరలేదు. ఎన్నికల సమయంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామ ప్రజలకు "కొత్త పాఠశాల నిర్మిస్తాం" అంటూ హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి నిర్మాణ కార్యక్రమం ప్రారంభం కాలేదు. గ్రామ మధ్యలో ఉన్న శిథిలావస్థలోని ప్రాథమిక పాఠశాల స్థలాన్ని వినియోగించి, అక్కడే ఉన్నత పాఠశాల నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నప్పటికీ, పాలకులు స్పందించకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఆలస్యంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతున్నదన్న ఆందోళన తల్లిదండ్రులలో నెలకొంది. పాఠశాల లేకుండా విద్య కొనసాగించడం ఎలా?" అనే ప్రశ్నతో గ్రామస్థులు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. పాఠశాల కూల్చివేయడంలో త్వరితగతిన చర్యలు తీసుకున్న ప్రభుత్వం, నిర్మాణంలో మాత్రం ఎందుకు ఆలస్యం చేస్తోంది అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొండకల్ గ్రామ ప్రజలు అధికారులను వెంటనే స్పందించి, నూతన జిల్లా ఉన్నత పాఠశాల నిర్మాణానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




## నేర రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం : ఎస్పీ రాజేష్ చంద్ర

- **జిల్లాలో రౌడీయిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం.**
- **రౌడీలపై ప్రత్యేఖ నిఘా**
- **ఆరు నెలలకు ఒక సారి రౌడీ మేళా**

**కామారెడ్డి ప్రతినిధి, మే 20(ప్రజాక్షేత్రం):** కామారెడ్డి జిల్లాలో రౌడీయిజాన్ని పూర్తిగా నిలిపివేస్తామని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం రౌడీ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో, జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ లలో ఉన్న రౌడీ షీట్లు గల వ్యక్తులతో "రౌడీ మేళా"మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర మాట్లాడుతూ... రౌడీయిజానికి ప్రోత్సాహమిచ్చే ఎలాంటి చర్యలకూ జిల్లాలో చోటులేదని స్పష్టం చేశారు. రౌడీ షీట్లు ఉండి మరలా నేరాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలను బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం, హింసాత్మక చర్యలు చేయడం లాంటి నేరాలను పూర్తిగా మానుకోవాలని సూచించారు. కేవలం మంచి ప్రవర్తన కనబరిచిన వారి రౌడీషీట్లు మాత్రమే తొలగించడం జరుగుతుందని తెలిపారు. నేరరహిత సమాజ నిర్మాణం కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు. సాధారణ జీవితం గడుపుతూ, ఎలాంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడకుండా పోలీసు రికార్డ్స్, రౌడీ షీట్స్ రివ్యూ కమిటీ నివేదిక ప్రకారం మంచి ప్రవర్తన కలిగి ఉన్న 13 మంది రౌడీ షీటర్లపై రౌడీషీట్లు తొలగించినట్లు ఎస్పీ ఈ సంధర్భంగా వెల్లడించారు. వీరు భవిష్యత్తులో కూడా ఎలాంటి నేరాలకు పాల్పడకుండా తమ కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవించాలన్నది తమ ఉద్దేశం అని తెలియజేశారు. అలాగే, ఏదైనా నేరం జరిగినప్పుడు పోలీసులకు సమాచారాన్ని అందించే బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలని సూచించారు. ఈ 13 మందిలో వచ్చిన మార్పు ఇతరులు కూడా చూసి సత్ ప్రవర్తన కలిగి 10 సం,లు ఎలాంటి కేసులు లేకుండా ఉంటే నిష్పక్షపాత విచారణతో రౌడీ షీట్స్ రివ్యూ చేయడానికి ఏర్పాటు చేసిన జిల్లా అధికారుల కమిటీ నివేదిక ప్రకారం వారి షీట్స్ కూడా తొలగిస్తామని తెలిపారు. రౌడీ షీట్లు ఉండి మరలా నేరాలకు పాల్పడుతున్న వారి కేసులను స్వయంగా పర్యవేక్షిస్తూ, న్యాయస్థానాల్లో వాటికి శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి, రౌడీయిజం, హత్యలు, హత్యాయత్నాలు, కోట్లాటలు, గొడవలు మొదలైన అసాంఘిక కార్యకలాపాల్లో తిరిగి పాల్పడిన వారిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. అలాగే సోషల్ మీడియాలో కత్తులతో ఫొటోలు పోస్ట్ చేయడం, రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించడం, భయభ్రాంతులకు లోనయ్యేలా చేసే చర్యలు చేస్తే సహించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కే. నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి, డిఎస్పీలు శ్రీనివాస్ రావు, విఠల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, డిసిఆర్బి సిఐ మురళి, సిఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దల చట్టం ధరణి... పేదల చట్టం భూ భారతి..!

- దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం
- ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా భూ భారతి చట్టం
- ప్రతి రెవెన్యూ గ్రామంలో జూన్ 2 నుంచి రెవెన్యూ అధికారి నియామకం
- తహసిల్దార్ నుంచి సి.సి.ఎల్.ఏ వరకు 5 అంచెల వ్యవస్థ ఏర్పాటు
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఎలిగేడు,మే 20(ప్రజాక్షేత్రం):** ఎలిగేడు మండలంలోని ముప్పిరితోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం రోజున ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం 2025 పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ &పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ తో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు సి.హెచ్ విజయరమణా రావు పాల్గొన్నారు. రైతు సదస్సులో పాల్గొన్న పలువురు రైతులు తమ భూ సమస్యలను రెవెన్యూ శాఖ మంత్రి పరిష్కరించాలని కోరారు.ఎలిగేడు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన 150 మంది లబ్ధిదారులకు మంత్రుల చేతుల మీదుగా మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,గత ప్రభుత్వ పెద్దలు స్వార్థ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయారు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారు చేశామని అన్నారు.రాష్ట్రంలోనే ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావులతో చర్చించి, ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని తయారు చేశామని తెలిపారు.భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు.గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చి 3 సంవత్సరాలు గడిచిన రూల్స్ తీసుకుని రాలేదని, తమ ప్రభుత్వం భూ భారతి చట్టం రూల్స్ ప్రవేశపెట్టిందని, ఈ నిబంధనల ప్రకారం సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు. పెండింగ్ ఉన్న సాధా బైనామా చట్టం సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం సాదా బైనమా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ధరణి చట్టంలో సాదా బైనమా గురించి అసలు పెట్టలేదని అన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ, వీఆర్ఓ వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని, ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారమే జూన్ 2 నాటికి నియమిస్తామని, ప్రతి సంవత్సరం రెవెన్యూ రికార్డు మాన్యువల్ గా రాసి గ్రామంలో నోటీసు బోర్డుపై అతికిస్తామని మంత్రి తెలిపారు. భూ సరిహద్దులతో పాటు భూమి కొలతలు పూర్తిగా వండే విధంగా రిజిస్ట్రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. కర్ణాటక రాష్ట్రం విధానాలను ఆలోసరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాలలో 6 వేల లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లను ఏర్పాటు చేస్తున్నామని , వీరికి మరో వారం రోజులలో శిక్షణ ప్రారంభం అవుతుందని అన్నారు.తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని అనేక మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ భూ భారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు.కోర్టులో లేని ప్రతి భూ సమస్య పరిష్కరించడమే భూ భారతి ముఖ్య ఉద్దేశం అన్నారు.ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్ సమావేశం నిర్వహించి భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారని, మొదటగా ప్రతి జిల్లాలో ఒక మండలం పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నామని, జూన్ రెండు లోపు ఎంపిక చేసిన పైలెట్ మండలాలోని భూ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.గతంలో ధరణి వ్యవస్థలో ఏదైనా సమస్య వస్తే కోర్టు వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ, అవసరం లేకుండా తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు 5 అంచెల వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు.సిసిఎల్ఏ స్థాయిలో న్యాయం జరగకపోతే ప్రజలు కొత్తగా ఏర్పడిన ట్రిబ్యునల్ సంప్రదించవచ్చని, రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన ట్రిబ్యునల్లను ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రతి మండలం ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇదే పద్ధతిలో అధికారుల రైతులు వద్దకు వస్తారని, రైతుకు ఎటువంటి సమస్య లేకుండా పూర్తి భద్రత కల్పిస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రాజకీయాల కతీతంగా అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిధి 10 లక్షల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 20 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్, రైతు భరోసా, డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల పెంపు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పేదల కోసం అమలు చేశామని అన్నారు.అర్హులందరికీ త్వరలోనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యా అందించేందుకు సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామని అన్నారు.యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. గిరిజనులకు ఉన్న పోడు భూములను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని 12 వేల 600 కోట్లతో చేపట్టిందని అన్నారు.రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ,గతంలో సాగు నీరు కోసం రైతులు పడే ఇబ్బందులకు ప్రతి రోజూ ముందు ఉండి పోరాటం చేసిన నాయకులు నేడు ప్రజాప్రతినిధిగా ఉండటం సంతోషంగా ఉందని అన్నారు.ఎస్సారెస్పీ డీ 83,డీ 86 కాల్వల క్రింద పూర్తి స్థాయి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే విజయరమణ రావు కీలక పాత్ర పోషించారని అన్నారు. సుల్తానాబాద్, పెద్దపల్లి బైపాస్ రోడ్డు పనులు టెండర్లు పూర్తవుతున్నాయని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు.బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఎమ్మెల్యే విజయ రమణ రావు పని చేస్తున్నారని తెలిపారు.భారతదేశ సరిహద్దుల అంశంలో రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా తమ మద్దతు అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. గతంలో ఇందిరా గాంధీ అమెరికా నాయకత్వం ఎదిరించి పాకిస్థాన్ ను యుద్ధంలో చిత్తు చేసి ప్రత్యేకంగా బంగ్లాదేశ్ దేశాన్ని సృష్టించామని, నేడు అమెరికా ఒత్తిడికి తలోగ్గి రాజీపడటం దురదృష్టకరమని మంత్రి తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల లోగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పేదలకు రాజకీయాలకు అతీతంగా అమలు చేస్తున్నామని అన్నారు.దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 57 వేల ఖాళీలను సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం భర్తీ చేసిందని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంగా గత ప్రభుత్వం అసలు గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించలేక పోయిందని అన్నారు. రైతులకు 2 లక్షల పంట రుణ మాఫీ, సన్న రకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయలు బోనస్ , రైతు కూలీలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం, రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ధరణి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందని అన్నారు. గతంలో ఎటువంటి సమస్యలు ఉన్న కోర్టు వెళ్లాల్సిన ఉండేదని, నేడు భూ సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అంచెలంచెలుగా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ,గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందని అన్నారు. గతంలో ధాన్యం కొనుగోలు పేరుతో రైతులకు చాలా నష్టం జరిగిందని అన్నారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంవత్సరానికి దాదాపు కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. మన పెద్దపల్లి జిల్లాలో గత పాలకుల హయాంలో లక్షా 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా నేడు ప్రజా ప్రభుత్వంలో 202324 లో 2 లక్షల 58 వేల 502 మెట్రిక్ టన్నుల, 202425 లో 2 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని అన్నారు.పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే రైతులకు ముందస్తుగా 48 గంటల్లో ధాన్యం డబ్బులు చెల్లింపు చేశామని , దీనికి కృషి చేసిన కలెక్టర్ , జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన పేదలకు నేడు ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.ధూళికట్ట, ముప్పిరితోట, రాములపల్లె, నారాయణపూర్, కొత్తపల్లి, సుగ్లాంపల్లి గ్రామాలను కలుపుతూ రాజీవ్ రహదారి వరకు 12 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, రాబోయే 15 రోజులలో వీటి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఎలిగేడు మండలానికి నూతన పోలీస్ స్టేషన్ మంజూరు చేసుకున్నామని, 15 రోజులలో వీటి ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దర్లు, రైతులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్,మే 20(ప్రజాక్షేత్రం):** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఉన్న తంగడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శామకూరి అంజయ్య కుటుంబానికి రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదగా కాంగ్రెస్ నాయకులు సమక్షంలో రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజీవ్ ట్రస్ట్ కార్యదర్శి ఎండి ఖయ్యూం,ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలోని ప్రతి గ్రామంలో ఆపదలో ఉన్న నిరుపేద కాంగ్రెస్ కుటుంబాలకు రాజీవ్ ట్రస్ట్ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,రాజీవ్ ట్రస్ట్ కోశాధికారి నల్ల నరసింహ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండూరు వెంకన్న,చామకూర రాజయ్య,రావుల స్వామి, బాబు సార్,లింగస్వామి, చాంద్ పాషా, శీను తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన విద్యనందించాలి

- విద్యాప్రమాణాలు మెరుగు పరచడంలో ప్రధానోపాధ్యాయులదే కీలక పాత్ర
- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి, మే 20(ప్రజాక్షేత్రం):** ప్రభుత్వ పాఠశాల లలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం లో ప్రధానోపాధ్యాయులు కీలక పాత్ర వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు రోజులపాటు నిర్వహించనున్న జిల్లాస్థాయి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటూ నూతన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకుంటూ ఉపాధ్యాయులను దిశ నిర్దేశం చేయాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన విద్యాబోధన విద్యార్థులకు అందజేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే మొదటి దశ శిక్షణ పూర్తయిందని, రెండవ దశలో 800 మందికి మారుతున్న కాలానికి అనుగుణంగా శిక్షణ అందించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రతి ప్రధానోపాధ్యాయులు సకాలంలో తల్లిదండులతో టీచర్స్ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే పాఠ్య పుస్తకాలు, యూనిఫారం సిద్ధంగా ఉంచుకోవాలి అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్ ట్రైనింగ్ సెంటర్ ఇంచార్జి గంగా కిషన్, ఏ సీ జీ ఈ బలరాం, పరీక్షల కార్యదర్శి లింగం తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ మీల్స్ కాలనీ సిఐ జె.వెంకట రత్నం సస్పెండ్...

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ**



**వరంగల్ జిల్లా,మే20,(ప్రజాక్షేత్రం):** ఓ భూ వివాదం కేసులో బాధితులకు న్యాయం చేయకుండా,తప్పుడు కేసును నమోదు చేయడమే కాకుండా ఈ కేసులో మరణించిన వ్యక్తి పేరును కూడా నమోదు చేసి నిందితులకు సహకరించినందుకు అలాగే మరో కేసులో మహిళ నిందితురాలిని పోలీస్ స్టేషన్ ఆవరణలో లైంగిక వేధింపులకు గురి చేసిట్లుగా విచారణలో నిర్ధారణ కావడంతో మీల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## వైసిపి కాకినాడ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దలే చిట్టిబాబు



**ప్రత్తిపాడు,మే 20(ప్రజాక్షేత్రం):** కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు మండల పరిధిలోని పెద్ద శంకర్లపూడి గ్రామానికి చెందిన వైసిపి నేత,అన్నవరం పాలకమండలి సభ్యులు దలే చిట్టిబాబుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో స్థానం కల్పించారు.రాష్ట్ర వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా,మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం,నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరి సూచనలతో కాకినాడ జిల్లా కార్యదర్శిగా ఆర్గనైజింగ్ చిట్టిబాబును నియమించారు.ఈ సందర్భంగా చిట్టిబాబుకు పలువురు నేతలు,అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లాపార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజాకు,మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరికి కృతజ్ఞతలు తెలిపారు.వైసీపీ పార్టీ, నాయకుల సూచనలతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## ఇనగాల చారిటబుల్ ట్రస్టు క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంబించిన కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**వరంగల్ జిల్లా,మే20, (ప్రజాక్షేత్రం):** ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నడికుడ మండలంలోని కౌకొండ గ్రామంలో కౌకొండ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను మంగళవారం రోజు ముఖ్య అతిధిగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని ప్రారంబించారు.ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటీల్లో మొదటి బహుమతి రూ. 20,016/, రెండవ బహుమతి రూ. 10,016 నగదు బహుమతిని ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు క్రీడల్లో వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని,క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం కూడా కలుగుతుందన్నారు.కావున ప్రతి ఒక్కరూ క్రీడలపై మక్కువతో ఉండాలని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలి చేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## దండు మల్కాపూర్ గ్రామంలో ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించిన అభిమానులు

**చౌటుప్పల్,మే 20(ప్రజాక్షేత్రం):** మంగళవారం జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో ఎన్టీఆర్ అభిమానులు ముదిగొండ వెంకటేష్,దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేసి అనంతరం మూగజీవాలకు పండ్ల పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ మీ నటనా ప్రతిభతో కోట్ల మంది అభిమానులను గెలుచుకున్న మీరు,ఎప్పుడూ ఆరోగ్యంగా,ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు బుర్ర అయోధ్య,సందగళ్ళ శేఖర్, పబ్బు శ్రీనివాస్,యండి షాదిక్,దౌడి లింగస్వామి,చందుపట్ల సాయి నేత,కృష్ణ మూర్తి,కిష్టయ్య, పంతంగి.మధు,మహంకాళి జితేందర్,అజ్జి,అబ్బాస్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.






## జమ్మిచేడు జమ్ములమ్మ ఆలయం దగ్గర బైక్ చోరీ

**గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు.**

**గద్వాల,మే 20(ప్రజాక్షేత్రం):** జోగులాంబ గద్వాల జిల్లా,ఇటిక్యాల మండల పరిధిలోని చాగాపురం గ్రామానికి చెందిన కురువ రాధాకృష్ణ వారి అన్నతో కలిసి జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్నటువంటి జమ్మిచేడు జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి మంగళవారం మధ్యాహ్నం 02:30 సమయంలో జమ్మిచెడు జమ్ములమ్మ స్టేజి దగ్గర రోడ్డు ప్రక్కన యూనికాన్ బైక్ నంబర్ టి ఎస్ 12 ఈ ఎన్ 1396 ను నిలిపి అమ్మవారిని దర్శించుకోవడానికి వెళ్లి తిరిగి సాయంత్రం 04:30 సమయంలో బైకు నిలుపుదల చేసిన స్థలం దగ్గరికి రాగా బైక్ కనిపించకపోవడంతో చుట్టుపక్కల చాలాసేపు వెతికామని బైక్ కనిపించకపోవడంతో గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా,బైక్ ను వెతికి పెడతామని పోలీసులు తెలిపినట్లు బాధితుడు కురువ రాధాకృష్ణ తెలిపారు. టి ఎస్ 12 ఈ ఎన్ 1396 నంబర్ గల బైక్ ఎక్కడైనా కనిపిస్తే మొబైల్ నెంబర్ 7671071740 కు కాల్ చేయ్యగలరని కోరారు.



## విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొవాలి : ఆర్డీవో వీణ

**వర్షా కాలం నేపథ్యంలో అవగాహన**

**కామారెడ్డి ప్రతినిధి, మే 20(ప్రజాక్షేత్రం):** వర్షాకాలంలో ప్రకృతి వైపరీత్యాల వలన వరదలు సంభవించినపుడు వెంటనే సహాయ పునరావాస కార్యక్రమాలు నిర్వహించాలని రాజస్వ మండలాధికారిని వీణ అన్నారు. మంగళవారం పట్టణంలోని గురు రాఘవేంద్ర కాలనీలో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం బృందం వారిచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గత సంవత్సరం అధిక వర్షాల వలన గురు రాఘవేంద్ర కాలనీ వాసులు ఇబ్బందులకు గురైన కారణంగా ఈ సంవత్సరం కాలనీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు అవగాహన కార్యక్రమాలను స్థానిక ప్రజలకు వివరించారని తెలిపారు. వరదలు సంభవించినపుడు ఆయా ప్రజలను ముందస్తు చర్యలతో పాటు సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ అధికారి సుధాకర్, తహసీల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్, ఫైర్, ఇరిగేషన్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలి

- దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం
- కార్మికులకు 26 వేల రూపాయలు ఇవ్వాలి
- ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి

**చేవెళ్ల మే 20(ప్రజాక్షేత్రం):** కేంద్రంలో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈరోజు చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా అధ్యక్షులు కే రామస్వామి హాజరై మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నాడని కార్మిక వర్గంపై దాడి మొదలు పెట్టాడని పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను కార్పొరేట్ శక్తులకు తలొగ్గి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చాడని ఎనిమిది గంటల పని దినాలు పోయి 12 గంటల పని దినాలు అమలు కాబోతున్నాయని దీని ద్వారా కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రతి కార్మికుడికి నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని కనీస వేతనాల చట్టాలను అమలు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో నిత్యవసర వస్తువురా ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయని దానికి తగ్గట్టుగా కార్మికుల జీతభత్యాలు పెరగటం లేదని కార్మికుల శ్రమను పరిశ్రమల యాజమాన్యాలు దోచుకుంటున్నాయని కార్మికుల శ్రమకు తగ్గట్టుగా జీతాలు ఇవ్వాలని ఈ రోజు నుండి జులై 9 వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం పై నిరసన ర్యాలీలు నిర్వహించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఏం సత్తిరెడ్డి షాబాద్ మండల కార్యదర్శి నక్క జంగయ్య రైతు సంఘం రాష్ట్ర నాయకుడు సుధాకర్ గౌడ్ బికే ఎంయూ జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య ఏం సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు వడ్ల మంజుల మీనాక్షి లలిత సుగుణమ్మ రమాదేవి యాదయ్య నరసింహులు సత్తయ్య సాయిలు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పారుతున్న మిషన్ భగీరథ నీరు పట్టించుకోని అధికారులు

**శంకర్ పల్లి మే 20(ప్రజాక్షేత్రం):** వేసవికాలంలో త్రాగునీరు సరిపోక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో రామంతపూర్ వార్డులో మిషన్ భగీరథ ట్యాంక్ నిండి నీరు వృధాగా పారుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్రాగునీరుపై నిర్లక్ష్యం వహిస్తున్న వాటర్ మాన్ పై అధికారుల చర్యలు తీసుకొని, త్రాగునీరు అందేలా చూడాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# ఎవుసం ఎట్లా...!

- ఖరీఫ్ కు సిద్ధమయ్యేందుకు రైతన్న రందీ
- రబీ వరి కొనుగోలు డబ్బులు అందని వైనం
- రైతుభరోసాపై స్పష్టత కరువు
- ఏ యేడు జూన్ తొలివారంలోనే వర్షా లు
- పెట్టుబడి కోసం రైతన్నల ఆందోళన

**కామారెడ్డి ప్రతినిధి, మే 20(ప్రజాక్షేత్రం):**

ఎద్దు ఏడ్చిన ఎవుసం... రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు అనే నానుడి తెలంగాణలో ఎప్పటి నుంచో ఉంది. ఏ ప్రభుత్వాలు వచ్చినా రైతులను నెత్తిన మోసినట్లు మాటల్లో చెప్పినప్పటికీ ఆచరణలో మాత్రం సాధ్యం అవడం లేదు. గత దశాబ్దాలుగా రైతులు దగా పడక తప్పడం లేదు. ప్రకృతి కనికరం చూపకపోయినా.. విజృంబించినా రైతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. అయినప్పటికీ రైతులు అవసోపాలు పడి పంటను సాగు చేయడానికి అష్ట కష్టాలు పడుతున్నారు. పెట్టినంత పెట్టుబడి రాకపోయినా రైతు మాత్రం ఎవుసం ఆపడు. వీలైనంత వరకు పంట సాగు కోసం ఎంత కష్టం అయినా పండించడానికి శ్రద్ధ చూపుతారు. అయితే ఈ సారి రైతన్నలకు ఎవుసం ఎట్లా అనే తీవ్రమైన రందీ మొదలైంది. ఖరీఫ్ సీజన్ కావడంతో పంటలు సాగు చేయడానికి రైతన్నలు సిద్ధమవుతున్నారు. దుక్కులు దున్ని భూమిని సాగు కోసం సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. మరో పది రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానుండడంతో ఎవుసానికి పెట్టుబడి కోసం డబ్బులు లేక రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. గత ఖరీఫ్ సీజన్ లో వర్షాలు మొహం చాటేయడంతో తిరిగి మరోసారి పంటలు సాగు చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. దీంతో అదనపు భారం పడింది. ఇదిలా ఉంటే ఖరీఫ్ లో పంట చేతికి వచ్చే సమయంలో వరుసగా ముసురు వానలు కురియడంతో పంట నష్టపోయి రైతులు ఆశించినంతా దిగుబడి రాక పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఏర్పడింది. కాగా రబీలో సాగు చేసిన పంటలు అంతంత మాత్రమే ఈ యేడు తీవ్రమైన ఎండల వల్ల వ్యవసాయ బోరు బావులన్నీ వట్టిపోయాయి. దీంతో రెండు ఎకరాలు ఉన్నరైతు ఎకరంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అంతటి గడ్డు పరిస్థితులను రైతులు చూశారు. ప్రస్తుతం మళ్లీ ఈ యేడు ఖరీఫ్ ఆరంభం కానుండడంతో రైతన్నలు సిద్ధమవుతున్నారు. పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేక తిప్పలు తప్పడం లేదని వాపోతున్నారు.

**వరి కొనుగోలు చేసినా అందని డబ్బులు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రబీలో సాగు చేసిన పంట వరి దాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించింది. ఇంకా కొనుగోలు కేంద్రాల్లో దాన్యం సేకరణ జరుగుతుంది. మరోపక్క అకాల వర్షాల వల్ల దాన్యపు రాసులు తడిసి ముద్దవడంతో కొందరి రైతులకు సంబందించి దాన్యం కొనుగోలులో మరింత ఆలస్యం అవుతుంది. మరో పక్క



ప్రభుత్వం సేకరించిన దాన్యానికి డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయకపోవడంతో రైతులు ఎదురు చూసే పరిస్థితి నెలకొంది.

**రైతు భరోసాపై స్పష్టత కరువు.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎకరానికి 7500ల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నరలో ఒకసారి మాత్రమే ఆ డబ్బులు జమ చేశారు. అది కూడా ఎకరాకు 6 వేల చొప్పున మూడు ఎకరాల లోపు వారికి మాత్రమే జమ చేశారని మిగతా వారికి జమచేస్తామని చెప్పిన ఎంత వరకు రైతులకు అందాయో స్పష్టత లేదు. కాగా ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ వస్తున్న ప్రభుత్వం రైతు భరోసాపై ఎటువంటి స్పష్టత ఇవ్వడం లేదు. దీంతో రైతు భరోసా డబ్బులు పెట్టుబడి కోసం అందే పరిస్థితి లేదని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

**ఈ యేడు జూన్ మొదటి వారంలోనే వర్షా లు..**

ఈ యేడు జూన్ మొదటి వారంలోనే వర్షాలు కురవనున్నాయనే వాతావరణ శాఖ అంచనాల మేరకు రైతులు అప్రమత్తం అవుతున్నారు. పంటకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, తదితర వాటిని సమకూర్చుకునే పనిలో నిమగ్నమైనప్పటికీ రైతులకు పెట్టుబడి రందీ మాత్రం వేదిస్తున్నట్లుగా కన్పిస్తుంది. పోయిన యేడు సకాలంలో వర్షాలు కురవక ఇబ్బందులు పడ్డ రైతన్నలు నష్టాల ఊబిలో కూరుకుపోయారు. ప్రస్తుతం ఈ యేడు వర్షాలు సరైన సమయంలో కురిసే వీలు ఉండడం వల్ల పంటల సాగు కోసం తిప్పలు పడాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు భరోసా నిధులను ఖాతాల్లో జమచేసి రైతుకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది.



## తెలంగాణలో ఘోర ప్రమాదం.. లారీని ఢీకొట్టిన బస్సు

**వికారాబాద్ మే 20(ప్రజాక్షేత్రం):**

రోడ్డు ప్రమాదాలపై పోలీసులు, రవాణా శాఖ అధికారులు ఎంతగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ ఏదోక ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. ఆయా ఘటనల్లో కుటుంబ సభ్యులు మరణిస్తుండటంతో బాధిత కుటుంబాలు తీవ్ర శోకంలో మునిగిపోతున్నాయి. తాజాగా వికారాబాద్ జిల్లాలోని పరిగి మండలం రంగాపూర్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదం ధాటికి బస్సులో ఉన్న వారిలో నలుగురు మృతిచెందగా.. 20మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవెళ్లి గ్రామానికి చెందిన పలువురు పరిగిలో జరిగిన ఓ శుభకార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం వారు స్వగ్రామానికి ట్రావెల్స్ బస్సులో బయలుదేరారు. హైవేపై వెళ్తున్న సమయంలో ట్రావెల్ బస్సు డ్రైవర్ ముందున్న లారీని ఓవర్‌టెక్ చేయబోయాడు. ఈక్రమంలో లారీని బస్సు బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సు ప్రమాదానికి గురైంది. బస్సుల్లో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ముగ్గురు పరిగి ఆస్పత్రికి తరలించే సమయంలో ప్రాణాలు వదిలారు. ఈ ప్రమాదంలో 20మందికి పైగా తీవ్ర గాయాలవ్వగా.. వారిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 60 మంది ప్రయాణికులు ఉన్నారు. అతివేగంతోనే ఈ ప్రమాదం జరిగినట్లుగా పోలీసులు తెలిపారు. బస్సులో ఇరుక్కుపోయిన నలుగురి మృతదేహాలను అతి కష్టం మీద పోలీసులు బయటకు తీశారు. రోడ్డు ప్రమాదంతో హైవేపై కిలోమీటర్ల మేర వాహనాలు స్థంభించిపోయాయి. ట్రాఫిక్ జాం అవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## హుక్కా తాగుతున్న 12 మంది యువకుల అరెస్ట్

**శంషాబాద్ మే 20(ప్రజాక్షేత్రం):** ఎలాంటి అనుమతి లేకుండా హుక్కా పార్టీ నిర్వహిస్తున్నారని పక్కా సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. 12 మంది యువకుల అరెస్ట్ చేసి, హుక్క పరికరాలు స్వాధీనం చేసుకున్న ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గండిగూడలో చోటుచేసుకుంది. శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గండిగూడ గ్రామం లోని ఎంఆర్జీ ఫామ్ హౌస్ లో హుక్కా నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో మంగళవారం శంషాబాద్ పోలీసులు ఒక్కసారిగా దాడులు నిర్వహించారు. ఫామ్ హౌస్ లో ఎలాంటి అనుమతి తీసుకోకుండా డీజె సౌండ్ పెట్టి, హుక్కా సేవిస్తూ పార్టీ చేసుకుంటున్నారని గుర్తించడం జరిగింది అన్నారు. అక్కడ హుక్కా సేవిస్తున్న హైదరాబాద్ కు చెందిన 12 మంది యువకులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి డిజె సౌండ్ బాక్స్ లతో పాటు హుక్క తాగడానికి ఉపయోగించే పరికరాలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ప్రాణపాయస్థితిలో బలగం సినిమా నటుడు జీవి బాబు

- కిడ్నీలు ఫెయిలై వరంగల్ ఆస్పత్రిలో ధీనస్థితిలో
- చేతిలో చిల్లిగవ్వ లేక.. ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్లాడుతున్న జీవి బాబు
- బలగం డైరక్టర్ వేణు యెల్దండి, హిరో ప్రియదర్శి ఆర్థిక సాయం
- వరంగల్ సంరక్ష హస్పీటల్ వెళ్లి వచ్చిన బలగం చిత్రబృందం
- జీవి బాబు కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పిన డైరక్టర్ వేణు

**వరంగల్ మే 20(ప్రజాక్షేత్రం):**

కమీడియన్ వేణు డైరక్టర్ గా తీసిన మొదటి సినిమా బలగం ఎంత సూపర్ దూపర్ హిట్లు అయ్యింది తెలుగు, తెలంగాణా ప్రజానీకానికి తెలిసిందే. ఈ సినిమాలో నటించిన బలగం మొగిలయ్య కీడ్నిలు ఫెయిలై.. మరణించిన విషయం విదితమే. ఈ సంఘటన మరవక ముందే బలగం లో హిరో ప్రియదదర్శి తాతగా నటించిన జీవి బాబు సైతం ఆనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలయ్యారు. కిడ్నీలు ఫెయిలై వరంగల్ జిల్లా కేంద్రంలోని సంరక్ష హస్పీటల్ లో డయాలాసిస్ పొందుతున్నాడు. జీవి బాబు తీవ్ర అస్వస్థకు గురై మాట బంద్ అయ్యింది. జీవి బాబు ఆర్థిక పరిస్థితి బాగులేకపోవడం చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో పలు పత్రికలు, టీవీ ఛానెళ్లు జీవి బాబు వార్తాను ప్రసారం చేశాయి. విషయం తెలుసుకున్న బలగం డైరక్టర్ వేణు యెల్దండి, హిరో ప్రియదర్శి ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చారు. బలగం చిత్రబృంద సభ్యుడు, డైరక్టర్ వేణు మిత్రుడు బాలు కాయితి సిరిసిల్ల తో తాత్కాలిక సాయాన్ని వరంగల్ కు పంపించారు. జీవి బాబు ను ఆస్పత్రిలో పరామర్శించి.. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడారు. ప్రస్తుతం ఆరోగ్య శ్రీ లో డయాలాసిస్ ప్రక్రియ నడుస్తుంది. తాత్కాలికంగా సాయం అందించారు. విషయం ప్రోడ్యూసర్ దిల్ రాజు దృష్టికి తీసుకెళ్లనున్నారు. బలగం చిత్రం లో నటించిన పలువురు నటినటుడు తమకు తోచిన సాయాన్ని అందించారు. జీవి బాబు కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు. డైరక్టర్ వేణు యెల్దండి జీవి బాబు కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. ఎల్లమ్మ సినిమాకు సంబంధించి కాస్తా బీజీగా ఉన్నానని, ప్రస్తుతం అందుబాటులో లేకపోవడంతో రాలేకపోయానని పేర్కొన్నారు. అందుకే బలగం చిత్ర బృందం నుంచి బాలు కాయితి ని పంపించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి ఉచిత వైద్యం అందేలా మాట్లాడుతామని వేణు యెల్దండి పేర్కొన్నారు.



## 25 మందిని పెళ్లి చేసుకుని డబ్బు, నగలతో నిత్య పెళ్లికూతరు జంప్.. ఎలా చిక్కిందంటే?

**రాజస్థాన్ మే 20(ప్రజాక్షేత్రం):** తన అందచందాలతో యువకులను ఆకర్షించి.. వారిని పెళ్లి చేసుకుని.. కొన్ని రోజుల తర్వాత వారు కష్టపడి సంపాదించిన డబ్బు, ఆభరణాలతో పరారవుతోంది ఓ నిత్య పెళ్లికూతురు. ఇలా 25 మంది యువకులను కిలేడీ బురడి కొట్టించింది. వారి నుంచి లక్షల రూపాయల నగదుతో పారిపోయింది. ఎట్టకేలకు మంగళవారం సదరు మహిళను రాజస్థాన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనురాధ అనే మహిళ పెళ్లి పేరుతో తనను మోసం చేసి డబ్బు నగలతో పారిపోయిందని మే 3న విష్ణు శర్మ అనే వ్యక్తి రాజస్తాన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మధ్య ప్రదేశ్‌కు చెందిన సునీత, రాజస్థాన్‌కు చెందిన పప్పు మీనా అనే ఇద్దరు వ్యక్తులు తనకు తగిన వధువును వెతుకుతామని హామీ ఇచ్చి అనురాధ ఫోటోను చూపించారని విష్ణు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమెను వివాహం చేసుకోవడానికి తన దగ్గర నుంచి సునీత, పప్పు ఏప్రిల్ 20న సవాయి మాధోపూర్ కోర్టు ప్రాంగణంలో రూ. 2 లక్షలు వసూలు చేశారని విష్ణు తెలిపాడు. అయితే, వివాహం జరిగిన 12 రోజులకే, అనురాధ.. నగలు, నగదు, మొబైల్ ఫోన్‌తో పారిపోయిందని పోలీసులకు చెప్పాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనురాధ.. భోపాల్‌లో ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ఎఎస్ఐ యాదవ్ తన బృందంతో కలిసి భోపాల్‌కు వెళ్లారు. అక్కడ ఒక కానిస్టేబుల్ కాబోయే వరుడిగా నటిస్తూ.. వివాహ బ్రోకర్లను సంప్రదించాడు. ఓ బ్రోకర్ కాబోయే వధువుల ఫోటోలను చూపించగా.. అందులో అనురాధ కూడా ఉండటంతో.. ఆమెను చూపించి పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. తర్వాత ఆమెను అరెస్ట్ చేసి రాజస్థాన్‌కు తీసుకువచ్చారు. “ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లాకు చెందిన అనురాధ.. సునీత, పప్పు వంటి వ్యక్తులతో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. వారు స్థానిక ఏజెంట్ల ద్వారా కాబోయే వరులను సంప్రదించి.. పెళ్లికి ముందే యువకుల నుంచి రూ. 2-5 లక్షల వరకు డిమాండ్ చేస్తారు. వివాహం జరిగిన కొన్ని రోజుల తర్వాత, నగదు, ఆభరణాలతో పారిపోయేవారు” అని పోలీసులు తెలిపారు.





# ఈనెల 22న కరీంనగర్, వరంగల్, బేగంపేట రైల్వే స్టేషన్లు ప్రారంభం

- తెలంగాణలో ఆధునీకరించిన రైల్వేస్టేషన్లను ప్రారంభించనున్న పీఎం మోదీ
- జూన్ 22న వర్చువల్‌గా ప్రారంభం
- కరీంనగర్, వరంగల్, బేగంపేట రైల్వేస్టేషన్లు

**తెలంగాణ బ్యూరో మే 20(ప్రజాక్షేత్రం):** కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ వాసులకు పండగ లాంటి వార్త. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా హైదరాబాద్‌లోని బేగంపేటతో సహా కరీంనగర్ , వరంగల్ రైల్వేస్టేషన్లను అత్యాధునికంగా తీర్చిదిద్దారు. ఈ రైల్వేస్టేషన్లను ప్రధాని మోదీ ఈనెల 22న వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆయా స్టేషన్లను రైల్వే అధికారులు సోమవారం సందర్శించారు. అక్కడ చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఆ తర్వాత బేగంపేట రైల్వేస్టేషన్‌లో జరిగిన మీడియా సమావేశం దక్షిణ మధ్య రైల్వే ప్రజా సంబంధాల ముఖ్య అధికారి శ్రీధర్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, బేగంపేట రైల్వేస్టేషన్‌ను రూ.26.55 కోట్లు, కరీంనగర్ రైల్వే స్టేషన్‌ను రూ.25.85 కోట్లు, వరంగల్ రైల్వే స్టేషన్‌ను రూ.25.41 కోట్లతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. బేగంపేట స్టేషన్‌ను విమానాశ్రయాన్ని తలపించేలా అన్ని ఆధునిక హంగులు, వసతులు కల్పించామని పేర్కొన్నారు. నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ నిర్దేశాలకు అనుగుణంగా మురుగునీటి శుద్ధి ప్లాంట్లు వంటి వసతులు కల్పించామని చెప్పారు. ప్రధానమంత్రి మోదీ స్టేషన్‌ను వర్చువల్‌గా ప్రారంభించనున్న దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేశామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో డిజినల్ కమర్షియల్ మేనేజర్ విశాల్ తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ రైల్వేస్టేషన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను సికింద్రాబాద్ రైల్వే అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ పి.శివప్రసాద్ పరిశీలించి మాట్లాడారు. రెండు లిఫ్ట్‌లు, రెండు కొత్త ఫ్లాట్‌ఫాంలు, రెండు ఎస్కలేటర్లు సిద్ధం చేశామన్నారు. అలాగే వరంగల్ రైల్వేస్టేషన్‌లో సికింద్రాబాద్ డివిజనల్ సహాయ కమర్షియల్ మేనేజర్ ఐ.శ్రీరామ మూర్తి మాట్లాడుతూ, అంధులు ఎవరి సాయం లేకుండా రైలు లోపలికి ఎక్కేందుకు వీలుగా ప్రతి ప్లాట్‌ఫాంపై టెక్స్టైల్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేశామని వివరించారు.

**రైల్వేలో వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నాం**

వరంగల్ రైల్వేస్టేషన్‌ను అత్యాధునిక వసతులతో పునరభివృద్ధి చేసినట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. రైల్వేలో మౌలిక వసతుల కల్పన, సౌకర్యాలు మెరుగుపరచడానికి ప్రధాని మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎక్స్ వేదికగా పోస్టు చేస్తూ, ఆ పోస్టుకు వరంగల్ స్టేషన్ చిత్రాలను జత చేశారు.

# పాకిస్తాన్‌కు వణుకు పుట్టేలా సైనికులు సమాధానం చెప్పారు

**ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

**శంషాబాద్ మే 20(ప్రజాక్షేత్రం):** భారత్ వైపు చూడాలంటే పాకిస్తాన్ కు వణుకు పుట్టేలా సైనికుల సమాధానం చెప్పాడని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో సింధూర ఆపరేషన్ విజయవంతం కావడంతో భారత సైనికులకు మద్దతుగా మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో భారీ తిరంగా ర్యాలీ పాల్గొన్న ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ పహల్గావ్ లో యాత్రికులపై జరిగిన దాడి ఎంతో బాధాకరమైనదని మతాన్ని అడిగి మరీ భార్యల ముందు పిల్లల ముందు కాల్చి చంపడం యావత్ భారతదేశం అంతా ఉలిక్కి పడిందన్నారు. మహిళల మాంగల్యం సింధూరాన్ని తుడిచిన ఉగ్రవాదులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదేశాలతో భారత సైన్యం సింధూర్ పేరు పెట్టి ఆపరేషన్ మొదలుపెట్టి పాకిస్తాన్ లోని 9 ఉగ్రవాద సంస్థలపై మెరుపు దాడి చేసి కేవలం 25 నిమిషాల్లోనే వందలాది మంది ఉగ్రవాదులు మట్టి కల్పించిన ఘనత భారత సైన్యం అన్నారు. ఉగ్రవాదులను అంతమొందించే వరకు భారత్ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. భారత్ లో తయారు చేసిన యుద్ధ పరికరాలతోని మట్టి కల్పించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి ఒక రక్షణ కవచంలో కాపాడుతున్నారని, ప్రపంచంలోనే భారత్ టెక్నాలజీలో ఆర్థికంగా నాలుగో దేశంలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఉగ్రవాదులను అంతముంది ప్రపంచ దేశాలని భారత మద్దతు తెలుపుతున్నాయి అన్నారు. భారత రక్షణ కొరకు ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వానికి మద్దతు పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్,కొప్పుల ప్రశాంత్,బొక్క నర్సింహారెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అంద శ్రీరాములు యాదవ్, కోలన్ ప్రదీప్ రెడ్డి, నందకిషోర్, దేవేందర్, కొమురయ్య, వై శ్రీధర్, డియర్ స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# ఆర్వీఎం ఆసుపత్రిలో... అరుదైన చికిత్స విజయవంతం

- ఆసుపత్రి సీఈఓ దేవరకొండ శ్రీనివాస రావు
- అన్నవాహిక నుండి త్రిభుజాకారంలో ఉన్న ఎముక తొలగింపు

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి మే 20(ప్రజాక్షేత్రం):** సిద్ధిపేట జిల్లా ములుగు మండలం లక్ష్మక్కపల్లి ఆర్వీఎం ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆర్వీఎం ఆసుపత్రి మెడికల్ కళాశాల సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. గజ్వేల్ నియోజకవర్గం, ఇటిక్యాల గ్రామానికి చెందిన తాడూరి యాదగిరి(65) గత మంగళవారం ఓ శుభకార్యంలో పాల్గొనగా, ఆ విందులో ఆహారం భుజించే సమయంలో అనుకోకుండా త్రిభుజాకారంలో ఉన్న ఎముక మింగేశాడు. ఈ క్రమంలో ఆ ఎముక గొంతు ద్వారా అన్నవాహిక వద్దకు వెళ్లి నిలిచిపోయింది. దీంతో ఆయన శ్వాసపరమైన ఇబ్బందులు ఎదుర్కోవడం, ఆహార సమస్య తలెత్తడం, కడుపునొప్పి తీవ్రమవడం తదితర సమస్యలు ఉత్పన్నమవడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆర్వీఎం ఆసుపత్రి వైద్యులను సంప్రదించారు. వెంటనే స్పందించిన సంబంధిత విభాగం హెచ్ఓడి డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ అభిషేక్, డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ వరుణ్, డాక్టర్ భావన, డాక్టర్ శ్రీనివాస్ బృందం రోగి యాదగిరికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అన్నవాహిక చివరలో త్రిభుజాకారంలో ఉన్న ఎముక ఉన్నట్లు గుర్తించారు. రోగి యాదగిరి అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కారానికి అధునాతనమైన వైద్యం గ్యాస్ట్రోస్కోపీలో నూతన సాంకేతికతను వినియోగించి ఓవిఎస్కో చికిత్స ద్వారా వైద్యుల బృందం సురక్షితంగా ఎముకను తొలగించింది. సమర్థవంతంగా ఆపరేషన్ పూర్తి కావడం, రోగికి తక్షణ నొప్పి నివారించడంతో సులభంగా ఆహారం తీసుకోవడం జరుగుతుంది. ఆపరేషన్ విజయవంతం కావడంతో ఆసుపత్రి యాజమాన్యానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అయితే తమ ఆసుపత్రిలో అపార అనుభవం, నిష్ణాతులైన వైద్యులచే ఎన్నో క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసినట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ యాకయ్య, సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ముఖ్యంగా రోగి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించగా, లాభపేక్షతో కాకుండా సేవాభావానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రూ 15 లక్షల ఖర్చు అయ్యే ఈ ఆపరేషన్ ఉచితంగా నిర్వహించినట్లు వారు వివరించారు.



# పెళ్లి జరిగి 24 గంటలు.... వరుడి ప్రాణం తీసిన విద్యుత్ మోటారు

**మహబూబాబాద్ మే 20(ప్రజాక్షేత్రం):**

విద్యుత్ మోటారు ఆన్ చేస్తుండగా కరెంట్ షాక్ తగలడంతో నవ వరుడు మృతి చెందాడు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గౌరారం పంచాయతీ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కోడిపుంజుల తండాకు చెందిన ఇస్లావత్ నరేష్ అనే యువకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా కంకిపాడులో యువతిని సోమవారం పెళ్లి చేసుకున్నాడు. మంగళవారం బంధువులు, స్నేహితులకు తన ఇంటికి పిలిచి భోజనం ఏర్పాటు చేశాడు. ఇంట్లో నీళ్లు లేకపోవడంతో బావి వద్దకు వెళ్లి విద్యుత్ మోటారు ఆన్ చేశాడు. విద్యుత్ షాక్ తగలడంతో నవ వరుడు అక్కడే దుర్మరణం చెందాడు. దీంతో ఇంట్లో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కోడిపుంజుల తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# ఎస్సీ గురుకుల డిగ్రీ కళాశాలల్లో కొత్త కోర్సులు

- ఇక విద్యార్థుల ఫ్యూచర్ సెట్!
- ఏడు ఆర్ట్స్, బిజినెస్ స్కూళ్ల ఏర్పాటు
- ప్రభుత్వానికి గురుకుల సొసైటీ ప్రతిపాదనలు

**హైదరాబాద్ మే 20(ప్రజాక్షేత్రం):** ఎస్సీ గురుకుల డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే, అధిక డిమాండ్ ఉన్న కొత్త కోర్సులు ప్రవేశపెట్టి ప్రొఫెషనల్ డిగ్రీ కాలేజీలుగా తీర్చిదిద్దాలని గురుకుల సొసైటీ నిర్ణయించింది. సంప్రదాయ కోర్సులను, విద్యార్థులను ఆసక్తి చూపించని వాటిని తగ్గించనుంది. ఏడు డిగ్రీ కాలేజీలను ఆర్ట్స్ బిజినెస్ స్కూళ్లుగా తీర్చిదిద్దేందుకు, మిగతా కాళాశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ఎస్సీ గురుకుల డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలు, బోధన సిబ్బంది కొత్త కోర్సుల ప్రారంభంపై సొసైటీ ఇటీవల సమీక్షించింది. కాలేజీల హేతుబద్ధీకరణ, సిబ్బంది పునర్వ్యవస్థీకరణతో పాటు కొత్త నైపుణ్య కోర్సులు ప్రవేశపెట్టాలని నిర్ణయించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది.

**విద్యార్థుల తరలింపు**

ఎస్సీ గురుకుల సొసైటీ పరిధిలో 30 డిగ్రీ కాలేజీలు, వాటిలో మొత్తం 25,200 సీట్లు ఉన్నాయి. కాలేజీల్లో రెండు మినహా మిగతావన్నీ ప్రైవేటు భవనాల్లో కొనసాగుతున్నాయి. వాటిలో మౌలిక సదుపాయాలు లేక నిర్వహణ కష్టంగా మారుతోంది. కొన్నిచోట్ల భవనాలను ఖాళీ చేయాలని యజమానులు డిమాండ్ చేస్తున్నారు. ఘట్‌కేసర్ క్యాంపస్‌లో మూడు, సరూర్‌నగర్ క్యాంపస్‌లో రెండు కాలేజీల్లో కొనసాగుతుండటంతో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్న కళాశాలలను దగ్గర్లోని మరో కాలేజీకి తరలించాలని సొసైటీ భావిస్తోంది. కొన్ని డిగ్రీ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధన సిబ్బంది లేరు. హైదరాబాద్‌స, వరంగల్ ప్రాంతాల్లో విద్యార్థులు సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ బోధన సిబ్బంది ఎక్కువ మంది ఉన్నారు. కొన్ని కాలేజీల్లో సైన్స్ కోర్సులు ఉన్నప్పటికీ స్థలాభావం కారణంగా యూనివర్సిటీ ప్రమాణాలకు అనుగుణంగా ప్రయోగ శాలలు లేవు. ఆయా చోట్ల ప్రయోగ శాలల ఏర్పాటు చేసి సైన్స్ కాలేజీలుగా అభివృద్ధి చేయన్నారు. బీకాం (జనరల్), బీఎస్సీ (బీజడ్‌సీ) కోర్సుల్లో ప్రవశాలు తక్కువగా ఉంటుండటంతో వాటి స్థానంలో కొత్త కోర్సులు ప్రవేశపెట్టాలని అధికారులు నిర్ణయించారు. కాలేజీలకు సొంత బిల్డింగుల నిర్మాణానికి భూములను గుర్తించాలని కలెక్టర్లను సొసైటీ కోరింది. బీకాం (సీఏ/సీఎస్), బీకాం (ఫైనాన్స్), బీఏ (ఆర్కియాలజీ), బీఏ (టూరిజం), ఫుడ్ సైన్స్, న్యూట్రిషన్, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, నర్సింగ్ కోర్సులు ప్రవేశపెట్టాలని నిర్ణయించింది.

# భూ వివాదం కేసులో బరితెగించిన పోలీస్..!

- కాసుల కోసం కక్కుర్తి
- భూ వివాదంలో జోక్యం
- చనిపోయిన వ్యక్తిపై కేసు
- ఠాణా ఆవరణలో మహిళా నిందితురాలిపై లైంగిక వేధింపులు

**వరంగల్ మే 20(ప్రజాక్షేత్రం)** పోలీస్ రక్షణలో ఉండాల్సిన వారే నిందితులకు సహకరిస్తే ఎలా? వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు సంచలనంగా మారింది. వరంగల్ పరిధిలోని ఏజే మిల్స్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జె. వెంకట రత్నంను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక భూ వివాదం కేసులో బాధితులకు న్యాయం చేయకపోవడం, పైగా తప్పుడు కేసు నమోదు చేయడమే కాకుండా, ఈ కేసులో ఏకంగా 9 ఏళ్ల క్రితం మరణించిన వ్యక్తి పేరును కూడా చేర్చి నిందితులకు సహకరించినందుకు వెంకట రత్నంపై వేటు పడింది. ఇది ఎంత దారుణమంటే, చనిపోయిన వ్యక్తిని కూడా కేసులోకి లాగి, చట్టాన్ని ఆటబొమ్మగా మార్చిన తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. అంతేకాదు, మరో కేసులో మహిళా నిందితురాలిని పోలీస్ స్టేషన్ ఆవరణలోనే లైంగిక వేధింపులకు గురిచేసినట్లు విచారణలో నిర్ధారణ అయింది. తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇలాంటి అమానవీయ చర్యలకు పాల్పడటం గర్హనీయం. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే, సామాన్యులకు దిక్కెవరు? పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తీసుకున్న ఈ కఠిన చర్య, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారికి ఒక హెచ్చరిక లాంటిది. వ్యవస్థలో ఇలాంటి అవకతవకలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సస్పెన్షన్ ఉదంతం స్పష్టం చేస్తోంది.



# కలిసికట్టుగా పోరాడి హక్కులు సాధించుకోవాలి..

- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం. సత్యనారాయణ, ఎం . సైదులు
- సంఘం బలోపేతానికి కృషి చేయాలి
- యూనియన్ నేతలు గణేష్, సురేష్, చంద్రశేఖర్
- టీ డబ్ల్యూ జె ఎఫ్ రాజేంద్రనగర్ నూతన కమిటీ ఎన్నిక
- అధ్యక్ష కార్యదర్శులుగా ఎ. గోపాల్, ఇ. బుచ్చన్న

**శంషాబాద్, మే 20(ప్రజాక్షేత్రం):** జర్నలిస్టులందరూ ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. సత్యనారాయణ ఎం. సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం శంషాబాద్ లోని పద్మావతి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ విస్తృత స్థాయి సమావేశం నేషనల్ కమిటీ సభ్యులు బి. దేవేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు జిల్లా యూనియన్ సీనియర్ నాయకులు గణేష్ , సురేష్ కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈనెల 12 వ తేదీన మరణించిన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు విక్రమ్ రావుకు నివాళులు అర్పించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, సైదులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా జర్నలిస్టుల పరిస్థితి ఏమి మారలేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టుల పరిస్థితి దినదిన గండంగా మారిందన్నారు. హక్కులు సాధించుకోవడం కోసం యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని సూచించారు. సీనియర్ నాయకులు గణేష్ , సురేష్, చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మరింత బలోపేతంగా ఎదగడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ నిబద్ధత అంకితభావంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. యూనియన్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సమస్యల సాధన కోసం కార్యచరణ తో ముందుకు వెళ్లాలన్నారు. అక్రిడిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, విద్యలో రాయితీ, ఇళ్ల స్థలాలు సాధించడం కోసం పోరాటాలు నిర్వహించాలన్నారు. జిల్లా నూతన కమిటీ సభ్యులుగా బి. దేవేందర్, కే. సుదర్శన్ గౌడ్, ఎం. శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ యూనియన్ నాయకులు నర్సింహా రెడ్డి , సీనియర్ జర్నలిస్టులు పి. విక్రమ్ కుమార్ , జాన్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

రాజేంద్రనగర్ నియోజకవర్గం టి డబ్ల్యూ జేఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఏ. గోపాల్, ఇ. బుచ్చన్న, ఉపాధ్యక్షులుగా ఇ. ప్రభాకర్, పి. నర్సింహ యాదవ్, పి. మాధవ చారి, కోశాధికారిగా ఎ . భానుమూర్తి, సహాయ కార్యదర్శులుగా కె. సతీష్‌బాబు, పి. యాదగిరి, మద్దూర్ శ్రీనివాస్, సలహాదారు కోళ్ల యాదయ్య, ప్రచార కార్యదర్శిగా ఆర్. జ్ఞానేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి.

**యూత్ కాంగ్రెస్ పూజల గోపికృష్ణ.**

**సిద్దిపేట బ్యూరోమే 20(ప్రజాక్షేత్రం):** సిద్దిపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 50 సంవత్సరాల బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నేత పూజల గోపికృష్ణ ఆలయాన్ని సందర్శించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఈవోతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో కమిటీ డైరెక్టర్లు దాససీను .పన్యాల మనోహర్ రెడ్డి. బుక్క గోపి బుర్ర శ్రీనివాస్. ఉపేరెట్ల సంతోషి.వంగరి బాలరాజు బుర్ర శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు ఎర్ర మహేందర్ జనార్ రెడ్డి వంశీ అశోక్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.








# సూర్యతో జోడిగా 'ప్రేమలు' హీరోయిన్



ప్రేమలు హీరోయిన్ మమిత బైజు ఇప్పుడు మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ లో భాగస్వామి అయింది. సూర్య హీరోగా తెరకెక్కనున్న కొత్త సినిమాలో ఆమె ను హీరోయిన్ గా ఎంపిక చేశారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తోంది. సోమవారం నాడు హైదరాబాద్ లో ఈ సినిమా ఫస్ట్ షాట్ కు ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ క్లాప్ కొట్టారు. మే నెలాఖరు నుంచే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభ కానుంది అని చిత్ర యూనిట్ చెపుతోంది. సినిమా విడుదల వచ్చే ఏడాది ఉంటుంది అని తెలిపారు. లక్కీ భాస్కర్ సినిమాతో గత ఏడాది సూపర్ డూపర్ హిట్ అందుకున్న దర్శకుడు వెంకీ అట్లూరి చేస్తున్న ప్రాజెక్ట్ ఇదే కావటంతో ఈ సినిమా పై కూడా అంచనాలు ఒక రేంజ్ లో ఉన్నాయి. ఈ దర్శకుడు వరసగా సితార బ్యానర్ పైనే సినిమాలు చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. వెంకీతో కలిసి సినిమా చేయటం తమకు ఎంతో కంఫర్ట్ గా ఉంటుంది అని నిర్మాత నాగ వంశీ గతంలో చెప్పిన విషయం తెలిసిందే. అయనతో కలిసి వరసగా సినిమాలు చేస్తామని కూడా స్పష్టం చేశారు. ఇప్పుడు కొత్తగా ప్రారంభం అయిన ఈ మూవీ తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కనుంది. ఈ సినిమాకు కూడా జీవి ప్రకాష్ మ్యూజిక్ అందిస్తున్నారు. వెంకీ అట్లూరి సినిమాలకు ఆయనే వరుసగా మ్యూజిక్ అందిస్తూ వస్తున్నారు. వీళ్లిద్దరి కాంబినేషన్ లో ఇది మూడవ సినిమా. ఇది సూర్య 46 వ సినిమా.

# మహేష్ బాబు ఇంట కరోనా కలకలం



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం దర్శకధీరుడు ఎస్ఎస్.రాజమౌళి డైరెక్షన్‌లో 'ఎస్ఎస్ఎంబి' చిత్రంతో బిజీగా ఉన్నాడు. ఇక సమయం దొరికినప్పుడల్లా మహేష్ తన ఫ్యామిలీతో సమయం గడిపేందుకు ప్రాధాన్యత ఇస్తున్నాడు. షూటింగ్స్ లో కొంచెం గ్యాప్ దొరికినా ఆయన మొత్తం ఫ్యామిలీతో కలిసి విహారయాత్రలకు వెళ్తుంటారు. అయితే ఇప్పుడు మహేశ్ ఫ్యామిలీలో కరోనా కలకలం రేపుతోంది. మహేశ్ బాబు సతీమణి నమ్రతా అక్క శిల్పా శిరోద్కర్ కరోనా బారిన పడ్డారు. ఆమెకు కరోనా పాజిటివ్ తేలినట్లు ఇన్ స్టా గ్రామ్ వేదికగా పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బాలీవుడ్‌లో నటిగా ఆమెకు మంచి గుర్తింపు ఉంది. ఇక శిల్పా శిరోధ్కర్‌కు కరోనా రావడంతో ఆమె ఇంటికే పరిమితం అయ్యింది. అందరూ కోవిడ్ నుంచి జాగ్రత్తగా ఉండాలని ఆమె ఈ మేరకు సూచించింది. ఫ్యామిలీ పార్టీలు, ఈవెంట్స్‌లో నమ్రతా, శిల్పా తరుచూ కలుసుకుంటుంటారు. ఇలా తమ ఫ్యామిలీ మెంబర్ కరోనా బారిన పడటంతో మహేష్ బాబు అండ్ ఫ్యామిలీ ఆందోళన చెందుతున్నారు.

# మనోజ్ ఎమోషనల్ సెటైరికల్ స్పీచ్



మంచు మనోజ్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్ కలిసి నటిస్తున్న, మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకత్వంలో, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ ఈ సినిమాని భారీ స్థాయిలో నిర్మించారు. ఐతే, ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్ ను ఏలూరు లో గ్రాండ్ గా లాంచ్ చేశారు. ఈ వేడుకలో మంచు విష్ణు పై మంచు మనోజ్ మాట్లాడిన పరోక్ష మాటలు ప్రస్తుతం వైరల్ గా మారాయి. ఇంతకీ, మజోజ్ ఏం మాట్లాడారు అంటే.. 'శివుడిని శివయ్యా.. అని పిలిస్తే రాడు. ఆయన్ని మనసారా తలచుకుంటే మా దర్శకుడి రూపంలోనో మీ అందరి రూపంలో వస్తాడు' అంటూ విష్ణు పై పరోక్ష విమర్శ చేశారు. 'ఈ మధ్యకాలంలో ఎన్నో జరిగాయి. ఎన్నో చూశాను. కట్టుబట్టలతో రోడ్డు మీదకు తెచ్చారు. నేను ఊరు వెళ్లొచ్చేసరికి నా పిల్లల వస్తువులతో సహా అన్నీ రోడ్డు మీద పెట్టారు. బయటకు వెళ్లడానికి కార్లు లేకుండా తీసుకెళ్లిపోయారు. కానీ నాకు ఆ శివుడు ఫ్యాన్స్ రూపంలో వచ్చి.. ఇంటి బయట 20 కార్లు పెట్టించాడు. వాళ్లు ఎన్ని ఇబ్బందులు పెట్టినా. నాకు ఎవరి మీదా కోపం రావడం లేదు. అది నా బలహీనతో వారి బలమో అర్థం కావట్లేదు. నా కట్టె కాలేవరకూ నేను మోహన్‌బాబు కుమారుడినే. చిన్నప్పటినుంచి నీతి, న్యాయం వైపు నిలబడాలని నూరిపోసి పెంచారు. ఇప్పుడు అదే పని చేస్తుంటే తప్పు అంటున్నారు'' అని మంచు మనోజ్ ఎమోషనల్ అవుతూ చేసిన కామెంట్స్ ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారాయి.



# మరింత వేగంతో ప్రభాస్

వరుస పాన్ ఇండియా సినిమాలతో ప్రభాస్ బిజీగా ఉన్నాడు. ఇప్పటికే 'రాజా సాబ్'షూటింగ్‌ను పూర్తి చేసి రీసెంట్‌గా వెకేషన్‌కు వెళ్లాడు. ఈ మధ్యనే హైదరాబాద్‌కు తిరిగి రావడంతోనే 'రాజా సాబ్'డబ్బింగ్ పనులు మొదలుపెట్టాడట. డైరెక్టర్ మారుతి ఈ చిత్రాన్ని రూపొందిస్తుండగా, ప్రభాస్ కెరీర్‌లో ఫస్ట్ టైమ్ హారర్ జానర్‌లో నటిస్తుండడంతో ఈ మూవీపై ఆసక్తి నెలకొంది. త్వరలోనే టీజర్ రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే విడుదలైన ప్రభాస్ లుక్స్ సినిమాపై అంచనాలు పెంచాయి. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో సంజయ్‌దత్ కీలకపాత్ర పోషిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. మరోవైపు హను రాఘవపూడి రూపొందిస్తున్న చిత్రాన్ని కూడా పూర్తి చేసే పనిలో ప్రభాస్ ఉన్నాడు. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ పూర్తవగా, ఈ వారంలో నెక్స్ట్ షెడ్యూల్ స్టార్ట్ కానుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్‌తో పాటు ముఖ్య పాత్రధారులంతా పాల్గొనబోతున్నారని సమాచారం. దాదాపు నలభై ఐదు రోజులపాటు ఈ షెడ్యూల్‌ని ప్లాన్ చేసుకున్నారట. ఈ షెడ్యూల్‌తో ప్రభాస్ పోర్షన్ ఆల్మోస్ట్ కంప్లీట్ అయ్యే చాన్స్ ఉందని సమాచారం. ఇమాన్వీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇక వీటి తర్వాత సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో తెరకెక్కనున్న 'స్పిరిట్'సినిమాను కూడా అతి త్వరలో ప్రారంభించేలా ప్రభాస్ ప్లాన్ చేస్తున్నాడు.



# 'కబాలి' నటితో విశాల్ పెళ్లి?

తమిళ స్టార్ హీరో విశాల్ త్వరలో పెళ్లి చేసుకోబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా తాను పెళ్లి చేసుకోబేయే అమ్మాయి హీరోయిన్ సాయి ధన్సిక అనే వార్త సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది.

విశాల్ కొంతకాలంగా ఓ అమ్మాయిని ప్రేమిస్తున్నట్లు గతంలో చెప్పినప్పటికీ ఆమె ఎవరనే విషయాన్ని రహస్యంగా ఉంచాడు. తాజాగా వస్తున్న టాక్ ప్రకారం ఆ అమ్మాయి సాయి ధన్సికేనని, వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని త్వరలో పెళ్లితో ఒక్కటి కాబోతున్నారని సమాచారం. అయితే ఈ వార్తలపై విశాల్ లేదా సాయి ధన్సిక నుంచి ఇంకా అధికారిక స్పందన రాలేదు. విశాల్ గతంలో వరలక్ష్మీ శరత్‌కుమార్, అభినయ వంటి నటీమణులతో ప్రేమ వ్యవహారాల్లో ఉన్నట్లు టాక్ వచ్చింది. కానీ ఆ రూమర్లు నిజం కాలేదు. 2019లో హైదరాబాద్‌కు చెందిన అనీషా అల్లా రెడ్డితో నిశ్చితార్థం జరిగినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఆ సంబంధం విఫలమైంది. ఈ నేపథ్యంలో విశాల్ తన పెళ్లి గురించి ఎప్పుడూ ఓపెన్‌గా మాట్లాడుతూ.. నటుల సంఘం భవన నిర్మాణం పూర్తయ్యాకే పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. ఇప్పుడు ఆ భవన నిర్మాణం దాదాపు పూర్తి కావొస్తున్న నేపథ్యంలో అతడి పెళ్లి వార్తలు మరింత బలపడ్డాయి.


Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330